విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 74 | గురువారం, అక్టోబరు 10, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2



గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని ఒక అధికారిని ఇంటికి పంపాం. ముగ్గురు ఐపీఎస్‌లపై కేసులు పెట్టాం. గతంలో ఇంత కఠిన చర్యలు నేను ఎప్పుడూ తీసుకోలేదు. మా పార్టీ వారికి నా చర్యలపై కొంత ఎక్కువ ఆశలు ఉన్నాయి. అవి జరగకపోవడం వల్ల నిరాశ కలుగుతోంది. కానీ కక్ష తీర్చుకోవడం నా పం?థా కాదు. మరీ మితిమీరితే ఏం చేయాలో నాకు బాగా తెలుసు. **-చంద్రబాబు**

ఈవీఎంలపై మాట్లాడటానికి సిగ్గుండాలి

2019లో రాష్ట్రంలో వైసీపీ ఎలా గెలిచింది?

వాళ్లూ ఈవీఎంల మాయతోనే గెలిచారా?

వరదల కారకులే చెత్త ప్రచారాలు చేస్తున్నారు

విశాఖ ప్లాంట్ కోసం 'ఉక్కు' ప్రయత్నాలు

కేంద్ర సాయం అందకపోతే ప్రైవేటుకు వెళ్లేదే

నిలబెట్టేందుకు కేంద్రంతో మాట్లాడుతున్నా

20 వేల ఎకరాల ఉప్పు భూములు రాష్ట్రానికి

బీపీసీఎల్ రిఫైనరీ రాష్ట్రానికి వస్తోంది

అధికారులు లేకే సర్దుకుపోతున్నాం

కక్ష తీర్చుకోవడం నా పంథా కాదు

మరీ మితిమీరితే ఏం చేయాలో తెలుసు: బాబు

అమరావతి, అక్టోబరు 9 : ప్రైవేటుపరం కాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నడవాలన్నది తమ ప్రయత్నమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కేంద్రం ఇటీవల సకాలంలో రూ. పదకొండు వందల కోట్లు ఇవ్వకపోతే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఈపాటికి అమ్మకానికి వెళ్లేదన్నారు. బుధవారం సాయంత్రం ఆయన తన నివాసంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "నేను నిన్న(మంగళవారం) కూడా కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిసి మాట్లాడాను. ఉక్కు పరిశ్రమ సెంటిమెంట్‌ను చెప్పాను. దాని కాళ్లపై అది ఎలా నిలబడాలనేదానిపై చర్చించాం. కానీ దానికి స్పష్టమైన సమాధానం లభించలేదు. పాలనా వైఫల్యాలు, సరైన యాజమాన్య పద్ధతు లు అవలంబించకపోవడం దెబ్బ తీశాయి. గత ఐదేళ్లు దాని గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. ఇప్పుడు దానిని పునరుద్ధరించడానికి ఎంత డబ్బు కావాలి...ఏం చేయాలన్నదానిని

(మిగతా 2వ పేజీలో)

రతన్ టాటా అస్తమయం

ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస..

దేశ పారిశ్రామిక రంగానికి దశ దిశ చూపిన ధీశాలి

ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని 'నానో' తెచ్చిన టాటా.. గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు.

ఆదాయంలో 65 శాతం దాతృత్వానికే..

కరోనాపై పోరుకు రూ.1,500 కోట్లు విరాళమిచ్చిన వితరణశీలి

ముంబై: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని 'నానో' తెచ్చిన టాటా గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. రతన్ టాటా మృతిని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. ఆయన తనకు గొప్ప మిత్రుడు, గురువు, మార్గదర్శకుడు అని చెప్పారు. రతన్ టాటా మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించారు. ఆయనొక విజనరీ బిజినెస్ లీడర్, అసాధారణమైన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు సుస్థిరమైన నాయకత్వాన్ని అందించారని చెప్పారు. మెరుగైన సమాజం కోసం కృషి చేశారని, ఎన్నో సేవా కార్యక్రమాలకు చేయూత అందించారని గుర్తుచేశారు. విద్యా, వైద్యం, పారిశుధ్యం, జంతు సంరక్షణ తదితర రంగాల్లో విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. విశిష్టమైన వ్యక్తిత్వంతో ఎంతోమందికి ఆప్తుడైన రతన్ టాటా దూరం కావడం చాలా బాధాకరమని ఉద్ఘాటించారు. రతన్ టాటా కుటుంబానికి ప్రధాని మోదీ సానుభూతి ప్రకటించారు. 'రతన్ టాటా ఒక టైటాన్' అని ప్రశంసిస్తూ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా 'ఎక్స్'లో పోస్టు చేశారు. రతన్ టాటా ఇక లేరు అనే నిజాన్ని తాను అంగీకరించలేకపోతున్నానని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

వివిధ రంగాలలో రతన్ టాటా సంస్థలు

రతన్ టాటా 1937 డిసెంబర్ 28న ముంబైలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు నావల్ టాటా, సూనూ టాటా. ముంబై, సిమ్లాలో విద్యాభ్యాసం చేశారు. అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చదివారు. అవివాహితుడైన రతన్ టాటా 1962లో టాటా సన్స్‌లో చేరారు. 1991 నుంచి 2012 దాకా, తర్వాత 2016 నుంచి 2017 టాటా సంస్థ చైర్మన్‌గా సేవలందించారు. పారిశ్రామిక రంగానికి అందించిన

(మిగతా 2వ పేజీలో)

లక్ష కోట్ల అవినీతికి

మూసీ స్కెచ్

లక్ష కోట్ల అవినీతికి మూసీ స్కెచ్

కమీషన్లు రావనే సంక్షేమ పథకాలను

పక్కనపెట్టి.. మూసీకి గ్రీన్‌సిగ్నల్

బీఆర్ఎస్ ఉన్నంత వరకూ భయం వద్దు

లక్షన్నర కోట్లలో లక్ష కోట్లకు ఎసరు

కాంగ్రెస్సోళ్లు కమీషన్లు రావనే సంక్షేమ పథకాలను పక్కనపెట్టిండ్రు

రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

మీరే మా వారధులు: సీఎం రేవంత్

డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ సభలో సీఎం రేవంత్

ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు

ఇకపై సర్కారీ బడులంటే గర్వపడేలా వ్యవస్థల్ని నిర్మిస్తున్నాం

ప్రజలు గతంలో రెండుసార్లు కోరి కొరివిదెయ్యాన్ని తెచ్చుకున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్య

ప్రభుత్వాన్ని పడగొడతామని బిల్లారంగాలు రంకెలేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్‌లపై ధ్వజం

నక్క ద్రాక్షపళ్లకు ఆశపడ్డట్టే వాళ్లకు మళ్లీ అధికారం రాదని జోస్యం

హైదరాబాద్: 'మీరే మా ప్రతినిధులు. మా వారధులు. మేము ఏ నిర్ణయం తీసుకున్నా కింది స్థాయికి తీసుకెళ్లాల్సింది మీరే. ప్రభుత్వం ఎన్ని పాలసీలు చేసినా పిల్లలు వచ్చేది మీ దగ్గరికే. మేము ఎన్ని చేసినా అమలు చేయాల్సిన పిల్లర్స్ మీరే. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దేది మీరే. తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి మీరే బాధ్యులు. మీ సమస్యల్ని పరిష్కరించే బాధ్యత నాది. భావితరాలను నిర్మించే బాధ్యత మీది'అని డీఎస్సీ%-%24లో ఎంపికైన ఉపాధ్యాయులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంపికైన 10,006 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడానికి ప్రభుత్వం బుధవారం ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింఘ్వీ, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో కొందరు అభ్యర్థులకు సీఎం, మంత్రులు నియామక పత్రాలు

(మిగతా 2వ పేజీలో)

సన్నబియ్యం 67% ఇవ్వలేం!

58% ఔట్ టర్న్‌పై రూ.300 నష్టపరిహారం ఇవ్వాలి

క్యాబినెట్ సబ్‌కమిటీకి రాష్ట్ర రైస్‌మిల్లర్ల స్పష్టీకరణ

మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అక్టోబరు 9 : సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే 67 శాతం బియ్యం రికవరీ రాదని, 58 శాతమే వస్తుందని రైస్‌మిల్లర్లు.. మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. ఈ మేరకు సన్నబియ్యం ఔట్ టర్న్ నష్టశాతాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మిల్లింగ్ ప్రక్రియ, సీఎంఆర్ డెలివరీ సజావుగా సాగాలంటే.. క్వింటాలుకు రూ.300 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కాస్ట్‌షీట్ ప్రకారం ధాన్యం నిల్వలపై తరుగుదల కింద 1 శాతం డ్రైయేజ్ చార్జీలను మిల్లర్లకు చెల్లించాలని, ఆరేళ్ల బకాయిలు కూడా విడుదల చేయాలని అన్నారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వ చేసినందుకుగాను ప్రతి నెలా

(మిగతా 2వ పేజీలో)

మీరే మా వారధులు: సీఎం రేవంత్

అందజేశారు. అంతకుముందు సీఎం మాట్లాడుతూ భవిష్యత్తు తెలంగాణ తరాలను నిర్మించడానికి సంపూర్ణ కృషి చేయాలని సభకు హాజరైన వేల మంది ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కేసీఆర్ కొడుకు, అల్లుడు, బిడ్డకు ఉద్యోగాలిస్తే కాదు.. వేలాది, లక్షాలాది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చిన నాడే తెలంగాణ పండుగ చేసుకుంటుందని చప్పట్లతో ఆయనకు తెలియజేయాలని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ బడుల్లో చదువుతున్నామని గర్వంగా చెప్పుకునేలా..

'ప్రభుత్వ బడులకు పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి కూలీ అయినా సరే వారి పిల్లలను కాన్వెంట్, ప్రైవేటు స్కూళ్లకు పంపాలనుకుంటున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో కలిపి 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులుంటే... కేవలం 10 వేల ప్రైవేటు పాఠశాలల్లో ఏకంగా 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు బడుల్లో మీకంటే గొప్పగా చదువుకున్న వాళ్లు, అనుభవం ఉన్న వాళ్లు ఉన్నారా? దీనికి కారణం ఏమిటో మీరు ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్నట్లు విద్యార్థులు గర్వంగా చెప్పుకొనేలా వ్యవస్థలను నిర్మిస్తున్నాం. వచ్చే 100 ఏళ్లకు అవసరమైన విద్యా విధానాన్ని రూపొందించడానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళితో విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్‌తోపాటు అటెండర్లను పెట్టాం. ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్, మంచినీరు, క్లాస్‌రూమ్స్‌ను తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నాం'అని సీఎం రేవంత్ అన్నారు. అలాగే వెయ్యి రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఎండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లుగా తీర్చిదిద్దనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ. 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తామని.. తొలి విడతగా 25 నియోజకవర్గాల్లో నిర్మాణ పనులను ఈ నెల 11న ప్రారంభిస్తున్నట్లు సీఎం వివరించారు.

సర్కారు బడుల్లో సీఎంలు, రాష్ట్రపతులను తయారు చేయాలి..

'తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించి ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, సీఎంలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉంది. నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే సీఎం అయ్యా. ఉపముఖ్యమంత్రి భట్టితోపాటు కేశవరావు, కోదండరాం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారు. అబ్దుల్ కాలం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే గొప్ప శాస్త్రవేత్త కావడంతోపాటు రాష్ట్రపతి అయ్యారు'అని సీఎం రేవంత్ గుర్తుచేశారు.

రూ. 15 వేలకే ఇంజనీర్ దొరుకుతున్నా రూ. 60 వేలిచ్చినా మేస్త్రీ దొరకట్లేదు..

రాష్ట్రంలోని ఐటీఐలను టాటా గ్రూపు భాగస్వామ్యంతో 75 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రూ. 15 వేలకే ఉద్యోగం చేయడానికి ఇంజనీర్లు వస్తున్నారని... కానీ నైపుణ్యంగల మేస్త్రీ నెలకు రూ. 60 వేలిచ్చినా దొరకడం లేదని సీఎం అన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించి ఏటా 20 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు కోర్సు చివరి ఏడాదిన్నరలో ప్రాక్టికల్స్ శిక్షణ, ఇంటర్న్‌షిప్ ఇప్పించనున్నట్లు చెప్పారు.

డ్రగ్స్ నుంచి క్రీడలకు మళ్లింపు...

తెలంగాణ కోసం పోరాడిన యువత నేడు మత్తుకు బానిసైందని.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, గంజాయి మహమ్మారి వ్యాపించిందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యువతను క్రీడల వైపు మళ్లించి 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి బంగారు పతకాలు సాధించాలనే ఆలోచనతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

లక్ష కోట్ల అవినీతికి మూసీ స్కెచ్

హైదరాబాద్, అక్టోబరు 9 : మూసీ సుందరీకరణ పేరుతో 1.50 లక్షల కోట్లలో లక్ష కోట్ల సొమ్మును రాహుల్, రేవంత్‌రెడ్డి పంచుకునేందుకు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల్లో కమీషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగ వాతావరణమే లేదని, కేసీఆర్ సీఎంగా ఉండి ఉంటే చీరలు, రైతుల ఖాతాల్లో డబ్బులు పడేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ అరాచకాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ హామీల పేరుతో చేసిన మోసాలను చూసి హర్యానా ప్రజలను ఆ పార్టీకి బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యూపీలో సీఎం బుల్డోజర్‌రాజ్‌ను నడిపిస్తున్నాడని గతంలో అనుకున్నామని, ఇప్పుడు తెలంగాణలో కూడా బుల్డోజర్ సంస్కృతి తీసుకొచ్చారని చెప్పారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పది నెలల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని విమర్శించారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం రోజునే రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని రేవంత్, రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించారని, మరో డిసెంబర్ 9 రాబోతున్నా ఇప్పటికీ రుణమాఫీ పూర్తి కాలేదని చెప్పారు. రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు.

లక్ష కోట్ల అవినీతి..

మహిళలకు రూ.2500 ఇస్తామన్నారని, 1.67 కోట్ల మంది మహిళలు రూ.2500 కోసం వేచి చూస్తున్నారని కేటీఆర్ తెలిపారు. వృద్ధులకు రూ.4వేలు అన్నారని, ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నారని, ఒకరికైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. ఉన్న రైతుబంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదని, కల్యాణలక్ష్మి పేరుతో తులం బంగారమిస్తా అన్నాడని, తులం ఇనుము కూడా ఇవ్వడంటూ ఎద్దేవా చేశారు. 420 హామీల గురించి అడిగితే సమాధానం చెప్పడం లేదని, మూసీ కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తానంటున్నాడని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరిట లక్షకోట్లకు ఎసరు పెట్టారని, అందులో సగం రాహుల్ గాంధీ, వాళ్ల బావ, మిగిలిన సగం రేవంత్‌రెడ్డి పంచుకోవాలని ప్లాన్ వేశారని ఆరోపించారు. హామీలు, పథకాలపై ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రాహుల్ బుద్ధి తెచ్చుకోవాలి

కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మోసం చేశారని, హర్యానాలో ఏడు గ్యారెంటీలంటూ మోసం చేయబోయారని, కాంగ్రెస్ మోసాలను గుర్తించి అక్కడి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. హామీలు నెరవేర్చకుంటే ఇక్కడి ప్రజలు కూడా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

కేసీఆర్ సీఎంగా లేరన్న బాధ..

రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఇప్పుడు కేసీఆర్ సీఎంగా లేరన్న బాధలో ఉన్నారని, పేదల కోసం కేసీఆర్ అన్నీ చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఉన్నంత వరకు ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సెక్యులర్ వైఖరినే కొనసాగిస్తామని, మనిషిని మ నిషిగా చూస్తూ భవిష్యత్తులోనూ ఇదే తరహా రాజకీయం చేస్తామని స్పష్టంచేశారు. మోదీ తమ ను బెదిరించేందుకు తన చెల్లిని జైల్లో పెట్టించినా తాము తలవంచలేదని, ఆయనతో పోరాటం చేశామని, అదే స్ఫూర్తితో కాంగ్రెస్‌తోనూ పోరాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు.

రాష్ట్రంలో భయానక వాతావరణం

రాష్ట్ర ప్రజలందరికీ కేటీఆర్ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే రైతుల ఖాతాల్లోకి టింగ్‌టింగ్‌మని డబ్బులు, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందేవి అని గుర్తుచేశారు. ఈ సారి బతుకమ్మ బతుకమ్మలా దసరా దసరాలా లేదని, రాష్ట్రంలో పండుగ జరుపుకొనే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారని వాపోయారు. ఆడబిడ్డలు బతుకమ్మ అడుకుంటామంటే డీజేలను కూడా బంద్‌పెట్టారని మండిపడ్డారు. మంగళవారం వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్‌ను చూసేందుకు వెళ్తే ఇండ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని అక్కడివాళ్లు తరమికొట్టారని, రేవంత్‌రెడ్డి వచ్చాక రాష్ట్రంలో పరిస్థితి ఇలా తయారైందంటూ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

సొంత నియోజకవర్గ ప్రజలను ఒప్పించు..

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు, మహిళలు, పేదలు తమ భూములను ప్రభుత్వం అక్రమంగా గుంజుకుంటున్నదని ఆవేదనతో అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కోరారని, ఆయన పాదయాత్ర చేస్తే రేవంత్‌రెడ్డి సూచన మేరకు దుర్మార్గంగా, అరాచకంగా, అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అకడ రైతుల మీద లాఠీచార్జీ చేశారని చెప్పారు. 'నీ సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే ప్రజలను ఒప్పించ చేతకాని నీవు రాష్ట్రాన్ని ఎట్ల నడిపిస్తవ్?, నిన్ను ప్రజలు ఎట్లా నమ్ముతరు?' అంటూ కేటీఆర్ నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యేవైతే రైతులను ఒప్పించి మెప్పించి, వారి భయాలు, అనుమానాలను నివృత్తి చేసి భూములను తీసుకోవాలని సూచించారు. తమ పార్టీ నేత పట్నం నరేందర్‌రెడ్డి సహా బీఆర్ఎస్ కార్యకర్తలను, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలుష్య కారక పరిశ్రమ ఏది పెట్టినా ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, టీ రాజయ్య, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, గువ్వల బాలరాజు, పీ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పీ కార్తీక్‌రెడ్డి, గజ్జెల నగేశ్, దానోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు పాల్గొన్నారు.

'మూసీ' ప్రజల జీవనప్రమాణాలు పెంచుతాం

మూసీ రివర్ ఫ్రంట్ - పునరావాసంపై అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష

హైదరాబాద్: మురుగునీటితో నిండిన మూసీని బాగు చేస్తున్నట్టే.. పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితాలను బాగు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దోమలు, ఈగలు, దుర్గంధంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజలను గత ప్రభుత్వం మాదిరి గాలికి వదిలేయబోమని, వారి జీవన ప్రమాణాలు మారుస్తామన్నారు. అక్కడ నివసించే ప్రజల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బస్తీల్లో ఉండే పెద్ద మనుషులు, రాజకీయపక్షాల నాయకులు, సామాజిక నాయకుల సలహాలు, సూచనలు కూడా వింటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు మణిహారంగా మూసీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో మూసీ రివర్ ఫ్రంట్ రిహాబిలిటేషన్‌పై పురపాలక శాఖ ఉన్నతాధికారులు, హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలు, అభివృద్ధి విజన్‌ను మూసీ పరీవాహక ప్రాంతవాసులకు వివరించా లని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూసీలో నివాసముంటున్న వారికి పట్టాలు ఉన్నా. లేకున్నా వారంతా తెలంగాణ బిడ్డలేనని వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మూసీకి దగ్గరున్న ప్రభుత్వ భూముల్లోనే వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి మూసీ నిర్వాసితుల పిల్లలకు మెరుగైన విద్య అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళాసభ్యులకు వడ్డీ లేని రుణాలు, వ్యాపారం చేసుకోవడానికి ఒక అధ్యయన బృందం ఏర్పాటు చేసి సహాయ, సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని వారికి చెప్పాలన్నారు. ప్రజలకు మేలు జరిగే సూచనలు ఇస్తే అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణభాస్కర్ ఉన్నారు.

ఆదాయం పెంచే ప్రణాళికలతో రండి

ధరలు పెంచకుండా, రాష్ట్ర ఖజానా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆదాయం పెంపునకు నిర్దిష్ట ప్రణాళికతో రావాలన్నారు. లొసుగులను అరికడుతూ ఆదాయం పెంచేందుకు వాణిజ్య పన్నుల కమిషనర్, జాయింట్ కమిషనర్ ఆయా విభాగాల అధిపతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మద్యం దుకాణాల్లో గరిష్ట ధర కంటే ఎక్కువ రేట్లతో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా, పనుల ఎగవేతను కట్టడి చేయడానికి వాణిజ్య పన్నులు, రవాణా అధికారులు సమావేశమై ఓ నివేదిక రూపొందించాలని తెలిపారు.

నిర్మాణాలు పూర్తయిన రాజీవ్ స్వగృహ, గృహ నిర్మాణ శాఖ పరిధిలోని ఇళ్ల విక్రయాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ

ఈవీఎంలపై మాట్లాడటానికి సిగ్గుండాలి

చర్చిస్తున్నాం. రెండు కమిటీలు పరిశీలన చేస్తున్నాయి. ప్రాక్టికల్‌గా ఏది సాధ్యమో చూసుకోవాలి. మేం శక్తివంచన లేకుండా చేస్తున్నాం. నిపుణులు దీనిపై సలహాలు ఇవ్వాలి' అన్నారు.

2019లో ఎలా గెలిచారు?

ఏపీ, హరియాణా ఎన్నికల్లో ఈవీఎంల మాయతో గెలిచారని కొందరు వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల ను మీడియా ప్రతినిధులు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు. "2019లో వైసీపీ ఎలా గెలిచింది? వాళ్లూ ఈవీఎంల మాయతోనే గెలిచారా?" అని ప్రశ్నించా రు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలకు ఏర్పాట్లు గతంలో ఎన్నడూ లేనంత బా గా జరిగాయని తెలిపారు. ప్రజలు ఆనందంతో ఉంటే(వైసీపీ నేతలను ఉద్దేశించి) వీళ్లు భరించలేకపోతున్నారన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

ఉప్పు భూములు రాష్ట్రానికి అప్పగింత

20 వేల ఎకరాల ఉప్పు భూములు రాష్ట్రానికి అప్పగించడానికి కేంద్రం అంగీకరించింది. రిజిస్ట్రేషన్ చార్జీ ల్లో సగం రాయితీతో వీటిని అప్పగిస్తారు. దీనిపై ఒక టాస్క్‌ఫోర్స్ వేసి పనిచేస్తాం. రూ.60వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే బీపీసీఎల్ రిఫైనరీ రాష్ట్రానికి దక్కనుంది. బీపీసీఎల్ చైర్మన్ ఈ రోజు(బుధవారం) రాష్ట్రానికి వస్తున్నారు. మేం వాళ్లకు నాలుగు ప్రదేశాలు మూలపాడు, మచిలీపట్నం, రామాయ పట్నం, కృష్ణపట్నం సూచించాం. వాటిలో ఎక్కడ పెట్టాలో వాళ్లు నిర్ణయించుకొంటారు. ఇది రాష్ట్రానికి వచ్చేలా చూస్తున్నాం. దేశవ్యాప్తంగా పెట్టబోయే 12 ఫోరెన్సిక్ యూనివర్సిటీల్లో ఒకదానిని అమరావతిలో పెట్టడానికి కేంద్రం అంగీకరించింది. గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సాయంపైనా సానుకూలంగా స్పందించింది. ఒక్క మన రాష్ట్రంలోనే రూ.75 వేల కోట్ల పనులు మంజూరయ్యాయి.

కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే

విజయవాడ-హైదరాబాద్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారిని 8 వరుసలతో కొత్త రహదారిని ప్రతిపాదించారు. బెంగళూరు-చెన్నై మధ్య ఇటువంటి రహదారిని నిర్మిస్తున్నారు. బుల్లెట్ రైలు కూడా ఇదే మార్గంలో వస్తుందని అనుకొంటున్నాను. దీనిని ఆధారం చేసుకొని తెలంగాణలో డ్రై పోర్ట్ కూడా వస్తుంది. వందే భారత్, నమో భారత్ వంటి కొత్త రైళ్లు వస్తాయి. ప్రయాణ సమయం బాగా తగ్గుతుంది. "చాలినంత మంది అధికారులు లేక ఉన్నవారితోనే సర్దుకుపోతున్నాం. కొందరిపై ఆరోపణలు ఉన్నా తప్పడం లేదు. నూటికి డెబ్బై శాతం మంది అధికారులను వైసీపీ తన పాలనలో భ్రష్టు పట్టించింది. అంతమందిని పక్కన పెట్టి మిగిలిన ముప్పై శాతం మందితో పాలన నడిపించలేం. వాణిజ్య పన్నుల శాఖకు ఒక కమిషనర్‌ను కేటాయించడానికి అధికారుల లభ్యత లేదు. అప్పటికీ ఒకరికే రెండేసి బాధ్యతలు అప్పగిస్తున్నాం.

"2019లో వైసీపీ ఎలా గెలిచింది? వాళ్లూ ఈవీఎంల మాయతోనే గెలిచారా? ఇటువంటి చెత్త మాటలు మాట్లాడటానికి సిగ్గుండాలి. రాష్ట్రానికి వీళ్లే అరిష్టం. విజయవాడ వరదల్లో మునగడానికి వీళ్లే కారణం. ప్రజలు కష్టాల్లో ఉన్నారని మేం ఉదారంగా సాయం చేస్తే అంత ఎందుకు ఖర్చయిందని ప్రశ్నలు వేస్తున్నారు. చివరి వీధిలో ఉన్నవాడికి కూడా సాయం అందించాలని అనుకొన్నప్పుడు ఐదు, పది శాతం దుబారా కావచ్చు. ఆ సమయంలో లెక్కలు వేసుకొంటూ కూర్చోలేం. వరదలు వస్తే వాళ్లు రారు. ఎవరికీ సాయం చేయరు. రాళ్లు విసరడానికి మాత్రం సిద్ధం"

- ముఖ్యమంత్రి చంద్రబాబు

రతన్ టాటా అస్తమయం

సేవలకు గాను రతన్ టాటాను భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. రతన్ టాటా వితరణశీలిగా పేరుగాంచారు. తన సంపదలో దాదాపు 65 శాతం భాగాన్ని వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలకు విరాళంగా ఇచ్చారు. పలు స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు.

రతన్ టాటా.. రతనాల మాట..

'జీవితంలో విజయం సాధించాలంటే ఒడిదొడుకులు ఉండటం చాలా ముఖ్యం. ఈసీజీలో సరళ రేఖ ఉన్నదంటే ప్రాణం లేదనే అర్థం' కేవలం భౌతిక విషయాలతోనే జీవితం ముడిపడిలేదని ప్రతివాళ్లూ ఎప్పుడో ఒకప్పుడు గ్రహిస్తారు. మనం ప్రేమించే వారిని ఆనందంగా ఉంచడంలోనే మన సంతోషమూ ఉంది. తన కోసం పని చేస్తున్న వారి మేలు కోరే వాడే ఉత్తమ నాయకుడు వృత్తిని - జీవితాన్ని సమతులం చేయడంపై నాకు నమ్మకంలేదు. వృత్తిని -జీవితాన్ని మమేకం చేయాలి. మీ వృత్తిని, జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలి. ఏ ఇబ్బందినీ స్వీకరించకపోవడమే పెద్ద ప్రమాదం. అతి వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో ఏ సవాల్‌నూ స్వీకరించ లేకపోతే అపజయం తప్పదు. ఎన్ని కష్టాలనైనా పట్టుదలతో ఎదుర్కోండి. అవే మీ విజయానికి పునాది రాళ్లు

ఎదుటివాళ్ల దయా గుణాన్ని, ప్రేమను ఏమాత్రం తక్కువగా అంచనా వేయకండి

మీ జీవితం సాఫీగా ఉండకపోవచ్చు. సమాజంలోని సమస్యలను పరిష్కరించ లేకపోవచ్చు. అలాగని సమాజంలో మీ ప్రాముఖ్యాన్ని తక్కువగా అంచనావేయొద్దు. ధైర్యం, నమ్మకం మనకో దారి చూపిస్తాయి.

సన్నబియ్యం 67% ఇవ్వలేం!

క్వింటాలుకు రూ.2.40 చొప్పున ప్రతి సీజన్‌లో రెండు నెలలకు కస్టోడియన్ చార్జీలు, బియ్యం రవాణా, బ్లెండింగ్ చార్జీలు చెల్లించాలని కోరారు. ధాన్యం మిల్లింగ్ చేసినందుకుగాను మిల్లర్‌కు క్వింటాలుకు ముడి బియ్యానికి రూ.10, బాయిల్డ్ రైస్‌కు రూ.20 చొప్పున చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల భవన్‌లో రైస్‌మిల్లర్లతో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కన్వీనర్ డీఎస్ చౌహాన్ పాల్గొన్న ఈ భేటీలో మిల్లర్లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. రైస్‌మిల్లర్లు తిరిగి ఇచ్చే గోనెసంచులను కార్పొరేషన్ తీసుకోవాలని, వీటిపై మార్కెట్ రేటు చెల్లించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యం సేకరిస్తున్నారని, తద్వారా డ్యామేజీ, డిస్కలర్, ఇమ్మెచ్యూర్, గ్రైన్స్ అధిక నూకలు వచ్చి ఔట్ టర్న్ దెబ్బతింటుందని తెలిపారు. మార్కెట్ కమిటీ గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తే.. అద్దె మాఫీ చేయాలని, కార్పొరేషన్ నిల్వచేసే ధాన్యానికి స్టాక్ ఇన్సూరెన్స్ చేయాలని రైస్‌మిల్లర్లు సూచించారు. రాష్ట్రంలో 2 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్ చేయగలిగిన సామర్థ్యం ఉందని, దీనికి అనుగుణంగా గోదాములు, అనుబంధ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. 95 శాతం రైస్‌మిల్లర్లు పీడీఎస్ వ్యవస్థలో భాగస్వాములుగా ఉన్నారని, ప్రభుత్వం కూడా మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సన్నధాన్యం సేకరణ 17న తేమతో సాధ్యం కాదని, 14న తేమతో ప్రొక్యూర్‌మెంట్ చేయాలని కోరారు. రైతులకు క్వింటాలుకు రూ.500 ప్రోత్సాహకం ఇచ్చినట్లుగానే.. ఔట్ టర్న్ తక్కువ వస్తున్న నేపథ్యంలో మిల్లర్లకు కూడా క్వింటాలుకు రూ.300 ప్రోత్సాహకం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2025 మార్చిలోగా సన్నబియ్యం సేకరణ పూర్తిచేయాలన్నారు. ప్రతి మిల్లర్‌కు తన సామర్థ్యం మేరకే ధాన్యం ఇచ్చి.. మిగిలిన ధాన్యాన్ని కార్పొరేషన్ గోదాముల్లో నిల్వచేసుకొని ధాన్యం సేకరణ ముగిసిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని సూచించారు. విద్యుత్ చార్జీలు, స్పేర్ పార్టులు, నిర్వహణ ఖర్చులు, డీజిల్ రేట్లు పెరుగుతూఉన్నాయని మిల్లర్లు ఆందోళన వ్యక్తంచేశారు. రైస్‌మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. ప్రొక్యూర్‌మెంట్ సమస్యలపై అధ్యయనం చేసి మంత్రివర్గం పలు సిఫారసులను ఆమోదం కోసం సీఎం రేవంత్‌కి అందజేస్తుందని తెలిపారు.

ఘనంగా దుర్గా నవరాత్రి వేడుకలు

జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9: (కోహెడ ప్రసాదరావు) దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ కోహెడ మండలాల్లో బుధవారం పలు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. అలంకృత దుర్గా నవరాత్రి మంటపాలలో బుధవారం మూలా నక్షత్రం సందర్భముగా సరస్వతి అవతారంలో అమ్మవారిని అలంకరించి పూజించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు సరస్వతీ పూజలు వైభవంగా కొనసాగాయి. కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గా మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రోజున అన్నదానము నిర్వహించగా బుధవారం రోజున కుంకుమ పూజలు సరస్వతీ పూజలు ఘనంగా నిర్వహించారు. పలువురు సుహాసినులు పసుపు ముద్దతో గౌర మ్మను తయారుచేసి కొలవగా, లలిత అష్టోత్తర శతనామాలతో కుంకుమ పూజలను, సరస్వతి పూజలను బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ నిర్వహించారు. పిల్లలు పుస్తకాలు పెన్నులను దుర్గా మాత విగ్రహం ముందు పెట్టి,సరస్వతీ పూజలను నిర్వహించారు. అలాగే హుస్నాబాద్ లోని కృష్ణ మందిర్ గా ఎదురుగా గణేష్ నగర్ భక్తుల ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రము సందర్భంగా సామూహిక సరస్వతీ పూజలు, దుర్గామాత సన్నిధిలో నిర్వహించారు. డాక్టర్ బ్రహ్మశ్రీ రామక మోహన్ శర్మ ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు, షోడశ ఉపచార పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికల కొరకు

గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్స్ బొబ్బిలి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 9 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధికంగా గ్రాడ్యుయేట్స్ పాల్గొనాలని 2021 సంవత్సరంకి ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తేదీ : 30 సెప్టెంబర్ నుండి 6 నవంబర్ లోపు దరఖాస్తు చేసుకోవాలని నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే సమర్థుడైన నాయకుడిని ఎన్నుకోవాలని పెద్దపల్లి జిల్లాకు చెందిన బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9: (కోహెడ ప్రసాద రావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామ శివారు లో వాగు నుండి అక్రమంగా ఇసక తరలి స్తున్న ట్రాక్టర్ ను పెట్టుకొన్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఈ మేరకు సమాచారం రావడంతో ఎస్సై అభిలాష్ ఆధ్వర్యంలో ఇసక ట్రాక్టర్ను పట్టుకొని డ్రైవర్ చెంచాల రాజు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఘనంగా సరస్వతీ పూజలు

జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం రాముల పల్లె గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా సరస్వతీ పూజలు నిర్వహించారు. ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రము సందర్భంగా సామూహిక సరస్వతీ పూజలు దుర్గామాత సన్నిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బ్రహ్మశ్రీ డాక్టర్ రామక మోహన్ శర్మ పౌరోహిత్యం వహించారు. సరస్వతీ దేవి అష్టోత్తర శతనామాలతో పాటుగా ప్రత్యేక పూజలు చేపట్టారు. 25 మంది విద్యార్థు లు ఈ పూజలో పాల్గొన్నారు. తొలత దుర్గాదేవికి సరస్వతీ మాత కి షోడశ ఉపచార పూజలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆశ్వీజశద్ధ ప్రతిపద మొదలు కొనసాగు తున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామములో నిత్యం ఆయారూపాలలో అమ్మ వారిని కొలుస్తుండడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి

పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9

మహాబూబాబాద్ శాసనసభ్యులు హైదరాబాద్ లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ మరణించగా ఈరోజు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అన్నారు కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని అందరూ ధైర్యంగా ఉండాలన్నారు

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాలని కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 9 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు పై నిరసన వ్యక్తం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 నియోజకవర్గ కేంద్రాలలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ సిడెన్షియల్ స్కూల్ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై కండ్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుంగతుర్తికి మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను తిరుమలగిరి తగిలించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అదే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను తిరుమలగిరి మండలం తొండ గ్రామం తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామ్యూల్ స్పందించి నెల 11న తొండ తిరుమలగిరిలో జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకోలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ళ రవికుమార్, గోపగాని శ్రీను, బొంకూరి మధు, బొంకూరి మల్లేష్ , బొజ్జ సాయి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తడకమళ్ళ మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, పోతరాజు భాను ప్రకాష్, తడకమళ్ళ మధు, బొంకురి సాయికుమార్, బొంకూరి శ్రీకాంత్, బత్తుల సతీష్, తడకమళ్ళ ప్రవీణ్, కొండగడుపుల శ్రీను, కడియం గోపి, బొంకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో ఘనంగా మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 9 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ భారత దేశంలో అనాదిగా జరిగిన సాంఘిక అసమానతలు,అంటరానితనం,కులపీడన అణచివేత,పేదరికంతో ప్రజలు హింసించబడుతున్న సందర్భంలో బానిస సంకెళ్ళ విముక్తి నుండి అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్, డా,, బి ఆర్ అంబేద్కర్, నారాయణగురు, పెరియార్ లాంటి ఉద్యమకారులు చేసినటువంటి ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని, మహాత్ముల బాటలో నడిచి భారతదేశన్ని మరో చారిత్రాత్మక మలుపు తిప్పిన గొప్ప నాయకుడు కాన్షిరాం అని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బహుజన రాజ్యాధికారం కోసం సైకిల్ యాత్ర చేస్తూ ఉపాధ్యాయులని,మేధావులను,యువకులని కలుస్తూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యం సాధించినటువంటి బహుజన రాజ్యాధికార పితామహులు కాన్షీరామ్ గారిని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు.ఏ వర్గం అయితే తమ అస్తిత్వం కోసం పోరాటానికి సిద్ధపడుతుందో ఆ వర్గం పాలకులుగా మారుతారు లేదంటే పాలితులుగా మిగిలిపోతారు, కనీసం వారి ఇళ్లలో ఉన్న అక్క,చెల్లి,అమ్మ లకు భద్రత కల్పించలేక పోతారు అంటూ వారి వాక్యాలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో.....అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్, కాలనీ ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్,ఉపాద్యాయులు మిట్టగడుపుల రవి,కత్తుల నరేష్,తడకమల్ల వెంకన్న, బొంకూరి శ్రీను,బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల శ్రీకాంత్, మరికంటి అశోక్, తడకమళ్ళ మహేష్, వెంకటేష్, సాయి తేజ,కౌశిక్,సాత్విక్,శరత్,మరియు కమిటీ సభ్యులు ఉన్నారు.

మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్ రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5%o% ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. యస్.హెచ్.ఒ, సిబ్బందితో మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సస్పెక్ట్, హిస్టరీ షీటర్ ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు. అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు లు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు.తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో కాలనీలలో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురి అవుతున్నవారిలో అధికంగా విద్యావంతులే ఉంటున్నారు అని, అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలను దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనట్లైతే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు కాని ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది అని, జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్న,, అక్రమ రవాణా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.

మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ఎల్ఆర్ఎస్,దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

ఏబిసి, సెంటర్ కార్యకలాపాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని పురపాలక సంఘాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న, అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని, ఏబిసి సెంటర్ పరిధిలలో క్లినిక్లను నిర్వహించాలని, ఎల్ ఆర్ ఎస్, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు, ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ , వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వంద శాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి తెలిపారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు

బీజేపీ సభ్యత్వ నమోదు.

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:అక్టోబర్ 09:పట్టణంలోని అంగడి బజార్ లో స్థానిక నాయకులతో కలిసి బీజేపి సభ్యత్వ నమోదు ను బుధవారం బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి షాపులలో అందరికీ సభ్యత్వం చేశారు.ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ..... బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమళ్ళ హరి గోపాలరావు, పట్టణ ఇన్చార్జి మోట పలుకుల తిరుపతి, రమేష్ జైన్, గుండా ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామ వెంకటరమణ, సాయి సచిన్, మోటపలుకుల సతీష్, ఉపాధ్యక్షులు ఎండి వెంకటేష్, కోమాకుల రవి, మోర్చా అధ్యక్షులు పాంచాల రమేష్, శంకర్, బుద్ధి సిద్ధార్థ, భూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు,

ఘనంగా సరస్వతీ పూజలు

జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం రాముల పల్లె గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా సరస్వతీ పూజలు నిర్వహించారు. ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రము సందర్భంగా సామూహిక సరస్వతీ పూజలు దుర్గామాత సన్నిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బ్రహ్మశ్రీ డాక్టర్ రామక మోహన్ శర్మ పౌరోహిత్యం వహించారు. సరస్వతీ దేవి అష్టోత్తర శతనామాలతో పాటుగా ప్రత్యేక పూజలు చేపట్టారు. 25 మంది విద్యార్థు లు ఈ పూజలో పాల్గొన్నారు. తొలత దుర్గాదేవికి సరస్వతీ మాత కి షోడశ ఉపచార పూజలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆశ్వీజశద్ధ ప్రతిపద మొదలు కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామములో నిత్యం ఆయారూపాలలో అమ్మవారిని కొలుస్తుండడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మండలం కీసర దమ్మాయిగూడ మున్సిపల్ లో పారిశుద్ధ్యం పడకేసినది దమ్మాయిగూడ శివారు గ్రామము కుందన్పల్లి అనుబంధ కాలనీ శ్రీరాంనగర్ కాలనీలో ఒక నెలకొకసారి కూడా క్లీన్ చేయడం గానీ ఎలాంటి పరిశుద్ధ కార్యక్రమంలో నిర్వహించడం లేదు ఎక్కడ చెత్త అక్కడే ఉన్నది బ్లీచింగ్ కానీ ప్యాకింగ్ గాని చేయడం లేదు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇకనైనా అధికారులు స్పందించి శానిటేషన్ పనులు చేయించగలరని గ్రామం కాలనీవాసులు కోరుకుంటున్నారు

ఇందూర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల కోసం నిరంతరం ప్రజల్లో ఉండే గొప్ప హృదయ ప్రదాత స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెరిడేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సార్ ని కలవడం జరిగినది వారు ఆరోగ్యంగా 100 సంవత్సరాలు జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది .ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ జిల్లాగొర్రె కాపర్ల సంగం డైరెక్టర్ దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్. భగత్ సూర్యం అన్న సతీష్. ఎస్ఎస్ఎఫ్ ఫౌండర్ చాగంటి రాజేష్ నాగరాజుగౌడ్ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెరిడేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్ జువ్వగాని సతీష్ గౌడ్. జువ్వగాని శ్రీహరి గౌడ్ కోమల్ల కుమార్ ,,ధోని ,,,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



కల్వల రాజశేఖర్ రెడ్డికి ప్రపంచ రచయితల సంఘం ఆహ్వానం అందింది.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్9:

హుస్నాబాద్ నియోజకవర్గం,చిగురుమామిడి మండలం,గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి,రచయిత గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డికి విజయవాడ వేదికగా డిసెంబర్ 28,29 ప్రపంచ తెలుగు రచయితల సంఘం,కృష్ణ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందింది.ఈ సందర్భంగా గాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సన్నిల్లా వెంకటేశ్,ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు కోమిటిరెడ్డి చంద్రకళ,రాంగోపాల్ రెడ్డి, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,నాయకులు కల్వల రాజేశ్వర్ రెడ్డి,కల్వల సంపత్ రెడ్డి,అన్నాడు సుధాకర్ రెడ్డి,సింగిరెడ్డి మల్లారెడ్డి,సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి శంబురెడ్డి,వడ్లకొండ నరేందర్ రెడ్డి,సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరాల రాజయ్య,గౌడ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్,గట్టు సంపత్,నాయకులు గట్టు ప్రశాంత్,సొసైటీ చైర్మన్ మంద శ్రీనివాస్,బొమ్మగాని మధుసూదన్,బత్తిని రాజు, దేవునిగూరి సదానందం,దేవునిగూరి రాజ్ కుమార్,జెల్ల కుమార్,గందె రమేశ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ లక్ష్మీ దుర్గ వే బ్రిడ్జి వాషింగ్ సెంటర్ ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ గొంగిడి సునీత. మహేందర్ రెడ్డి.

జనసముద్రం జిల్లా ప్రతినిధి:తుర్కపల్లి మండలం మల్కలపల్లి గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బాంక్ పక్కన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడు, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ దుర్గ వే బ్రిడ్జి %డ% వాషింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ శాగార్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మలప్ప, బిచ్చు నాయక్,సురేష్, భూక్యా రాంజీ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి,సింగం వెంకటేశ్ గోవిందా చారి,అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు గిద్దె కరుణాకర్, గుగులోత్ బద్దు నాయక్, భాస్కర్ నాయక్, బిఆర్ఎస్వి ఆర్ ఎస్ వి ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ రాసాల బిలేష్ యాదవ్ ,నాయకులు తుపాకీ బాలరాజు ,కానుకరాజు, యాదగిరి, మధుసూదన్ రెడ్డి , రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బీసీల కు ఎస్టీలకు ఎస్సీలకు మైనార్టీ వర్గాలకు శాపంగా మారబోతుందా

ముంజాల రాజేందర్ గౌడ్ ఎం ఏ బి ఈ డి ఉస్మానియా యూనివర్సిటీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9 మహా ముబారక్ జిల్లా పట్టణ పరిధిలో తెలంగాణ ఉద్యమకారుడు రాజకీయ విశ్లేషకుడు,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి.నర్సంపేట నియోజకవర్గం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా ల ఇంచార్జ్మ హబూబాబాద్ జిల్లా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ,ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బీసీల పట్ల శాపంగా మారబోతుందా?... ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బీసీ,ఎస్సి ఎస్టీ మైనార్టీ లకు శాపం. కుట్రపూరితంగానే ఈ రిజర్వేషన్లను తీసుకురావడం జరిగింది. రాష్ట్రాలకు రిజర్వేషన్లు అమలు చేసే అధికారం.40 ఏళ్లలో దేశ మూలవాసులు 2000 సంవత్సరాల కింద అనుభవించినటువంటి బానిసత్వంలోకి నెట్టి వేయబడుతుంది.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బీసీల పట్ల శాపంగా మారబోతుందా అంటే అది నిజమే అని చెప్పక తప్పదు కేవలం బీసీలే కాదు ఎస్సీ, ఎస్టీలు కూడా నష్టపోతాయి ఇది గమనించలేక పోతున్నా ఈ సామాజిక వర్గాల ప్రజలు భవిష్యత్తులో మరోసారి బానిసత్వానికి నెట్టవేయబడుతుందని అర్థం చేసుకోవాలి. కొన్ని వేల సంవత్సరాల కిందట బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా బానిసత్వంలో ఉన్నారన్న విషయాన్ని చరిత్ర చెబుతోంది రిజర్వేషన్ వల్ల మరోసారి ఈ వర్గాలకు చెందిన ప్రజలు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందనేదానికి ఉదాహరణని ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ అమలు. కేంద్ర ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 103వ సవరణ(అమెండ్మెంట్) ద్వారా ఎకనామికల్ బ్యాక్వర్డ్ సెక్షన్స్ అనే పేరు మీద ఈ రిజర్వేషన్లను ప్రతిపాదించడం జరిగింది వాస్తవంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కులాలకు ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి కానీ ఇక్కడ ఇది అమలు చేసే ముందు ఒక చిన్న కండిషన్ అని వాళ్ళు ఇవ్వడం జరిగింది. అది ఏంటంటే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ బీసీలను మినహాయిస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలి దానితోపాటు క్రిమిలేయర్ వార్షిక ఆదాయం 8 లక్షల వరకు అవకాశం ఇవ్వడం జరిగింది కేవలం ఈ దేశంలో 3 శాతం జనాభా లేనటువంటి వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అందులోని ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్లకు ఈ రిజర్వేషన్లు అమలు చేయాలని సూచన ఇవ్వడం జరిగింది కానీ ఈ మూడు శాతం ప్రజల్లో కేవలం 1.25 శాతం మాత్రమే పేదలు ఉంటారు వీరికి 1.25 శాతం వాటా కనిపిస్తే సరిపోతుంది కానీ 10% ఇవ్వడం ఆధిపత్య సామాజిక వర్గానికి 100% అవకాశాలు వచ్చే విధంగా ఈ రిజర్వేషన్లు రూపకల్పన చేసినట్టు సుస్పష్టంగా అర్థమవుతుంది. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడు ఆర్టికల్ 15 లో క్లాస్ 6ను పొందుపరుస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగాలలో విద్యలో అవకాశం కల్పించాలని స్పష్టంగా ఉంది మైనారిటీ ఇన్స్టిట్యూషన్లు మినహాయించి మిగిలిన అన్ని ఇన్స్టిట్యూషన్లలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి అని వారు సూచించడం జరిగింది. దీనివల్ల విద్య పరంగా బీసీ ఎస్సీ ఎస్టీలు పూర్తిగా నష్టపోతున్నారు. ఆర్టికల్ 16 లో క్లాస్ 6ను పొందుపరుస్తూ పబ్లిక్ ఎంప్లాయ్మెంట్ లో కూడా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలి అది 10% వరకు అమలు చేయవచ్చు అని స్పష్టంగా వివరణ ఇవ్వడం జరిగింది. అంటే విద్యా ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ కోటాని అమలు చేయాలని వారి ఉద్దేశం, దీనివల్ల 90% ప్రజలు ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు భవిష్యత్తులో విద్యలో ఉద్యోగాల్లో తీవ్రని అన్యాయం జరగబోతుంది, మరోసారి ఈ వర్గాల ప్రజలు విద్యకి, ఉద్యోగాలకు దూరం కాబోతున్నారు, పబ్లిక్ సెక్టార్లో మరియు ప్రైవేట్ సెక్టార్ లో కూడా అమలు జరగాలని వారి యొక్క అభిలాష, ఇది గనక జరిగితే మనకు పబ్లిక్ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో కూడా ఉద్యోగాలు ఉండవు కనీసం మన జాతుల నుండి ఐఏఎస్లు , ఐపీఎస్ లు ఐఎఫ్ఎస్సి లు రాజ్యాంగ పదవులలో ముఖ్య భూమిక పోషించే అధికారిగా ఏ ఆఫీసులలో మన వర్గాలకు చెందిన వాళ్లు మచ్చుకు కూడా కనిపించరు, అందులో బీసీలకు అవకాశమే లేకుండా పోతుంది ఇది తెలుసుకోకపోతే బీసీ సమాజం పెట్టి జాగిరిలోకి మరోసారి వెళ్లబోతుంది బానిసత్వంలోను కాబోతోంది. సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా 3:2 రేషియో ప్రకారం జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది నవంబర్ 7 2022లో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకి ఆమోదం తెలపడం జరిగింది. తమిళనాడు రాష్ట్రం అక్కడ కేవలం ఒకటి నుండి రెండు శాతం మాత్రమే ఈ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు కాబట్టి మా దగ్గర ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టంగా చెప్పి దాన్ని నిరాకరించింది కానీ ఎక్కడైతే ఆధిపత్య కులాల నాయకులు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నారు ఆ రాష్ట్రాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి ఇప్పటికే ఆరు రాష్ట్రాలు దీన్ని వ్యతిరేకించినప్పటికీ మిగిలిన రాష్ట్రాలు దీని మీద అధ్యయనం చేస్తూ అమలు కోసం తహతహలాడుతున్నాయి అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నది. బీసీలకు ఎలా అన్యాయం జరుగుతుంది అంటే వార్షిక ఆదాయం క్రిమిలేయర్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎనిమిది లక్షలు ఉంటే బీసీలకు రెండు లక్షల మాత్రమే వార్షిక ఆదాయం ఉండాలి అప్పుడే వారికి కుల నిర్ధారణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. సామాజికంగా వెనుకబడిన కులాలకు రెండు లక్షల మాత్రమే అవకాశం ఇచ్చి ఆర్థికంగా సామాజికంగా ఈ దేశంలో అత్యధిక శాతం స్వేచ్ఛ హక్కులను అనుభవిస్తున్న ఆధిపత్య కులాలకు ఎక్కువ వార్షిక ఆదాయం అవకాశం ఇవ్వడం దుర్మార్గం మరీ ముఖ్యంగా ఈ దేశంలో 5 లక్షలు మించి వార్షిక ఆదాయం ఉంటే ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ కట్టే వారిని కూడా పేదరికం అనే పేరు తోటి సర్టిఫికెట్లు ఇస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలను పూర్తిగా అన్యాయం చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. రాజ్యాంగంలో సుస్పష్టంగా చెప్పడం జరిగింది ఎకనామికల దీకర్ సెక్షన్స్ అనే పేరుతోటి ఇలాంటి రిజర్వేషన్లను కూడా అమలు చేసే అవకాశం లేదు అని చెప్పారు సామాజిక వెనకబార్డుతనం నుండి వచ్చినటువంటి రిజర్వేషన్లు అసమానతలు తొలగి సమానత్వం వచ్చిన నాడు తొలగించవచ్చని ప్రతిపాదించారు కానీ ఈ దేశంలో ఇప్పటివరకు కూడా స్వతంత్రం వచ్చిన తర్వాత పూర్తిస్థాయిగా రిజర్వేషన్లను అమలు చేయకపోవడం వల్ల ఇంకా సమానత్వం రాకుండా బీసీలను ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉద్యోగ రాజకీయంగా అణిచివేస్తూ తీవ్రమైన అన్యాయాన్ని చేస్తున్నారు ఇంకెప్పుడు మనం సమానత్వంలోకి వెళ్తాము రిజర్వేషన్లు ఎత్తివేయాలని ప్రతిపాదించే ప్రతి ఒక్కరు కూడా ఈ దేశంలో కుల నిర్మూలన చేసిన తర్వాత ఈ భూమిని డబ్బుని సమానంగా పంచిన తర్వాత రిజర్వేషన్లను తొలగించండి నో క్యాస్ట్ నో రిజర్వేషన్ అనే సిస్టం మీరు ప్రతిపాదించి ఈ దేశంలో అమలు చేస్తే అప్పుడు కుల నిర్మూలన జరిగినప్పుడు మేమే స్వాగతిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఎస్సీ ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉద్యోగాలలో ప్రమోషన్లకు ఈ రిజర్వేషన్లు ఉపయోగపడుతున్నాయి కానీ బీసీలకు రాజకీయపరంగా మరియు ఉద్యోగాలలో ప్రమోషన్ల పరంగా రిజర్వేషన్లు అమలు చేయకుండా కుట్రపూరితమైన నిర్ణయాలు చేయడం జరిగింది దీన్ని ఈ సామాజిక వర్గ ప్రజలు గుర్తించాలి.బీసీలకు అన్యాయం జరిగితే ఒకానొక సందర్భంలో మన గొంతుకగా ప్రశ్నించిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మరియు పి .శివశంకర్ గారు గుర్తుకు వస్తారు కానీ నేటి సమాజంలో బీసీల పేరు మీద సంఘాలు పెట్టుకొని కేవలం వారి స్వలాభాల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం వారి వారసత్వ రాజకీయాల కోసం అమ్ముడుపోతూ ఈ సామాజిక వర్గాలకు తీవ్రని అన్యాయం చేస్తున్నట్టు ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను చూస్తే అర్థమవుతుంది కాబట్టి బీసీ సమాజం మేలుకొని బీసీల కోసం ఏదైనా పార్టీ ఆవిర్భవిస్తే దాన్ని ఆదరించండి 60% ప్రజలం అయినటువంటి బీసీలను ఒక్క పార్టీకి ఓటు వేస్తే అధికారం మన చేతిలో ఉంటుంది మనమే ఆ శాసనాలను చేసుకునే అధికారం ఉంటుంది కాబట్టి దయచేసి మీ అందరికీ చేతులు జోడించి నేను అభ్యర్థిస్తున్నది ఏమిటంటే సామాజికంగా మనలో ఒకసారి మనల్ని దోపిడీ చేయడానికి ఆధిపత్య వర్గాలు చేస్తున్న కుట్ర నుండి బయటపడేందుకు మీరు భాగస్వాములు కావాలని మరో ఉద్యమం జరిగితే బీసీలు చైతన్యవంతమై ముందుండి పోరాడాలని అని అన్నారు

నాటు సారా గంజాయి మత్తు పదార్థాలు విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

నాటు సారా తాగుబోతులకు పల్లెలో తండాలో ప్రజలకు అవగాహన

జనసముద్రం జిల్లా ప్రతినిధి:జిల్లా ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు గారి ఆదేశాల మేరకు దసరా పండుగ సందర్భంగా ముందస్తుగా ఈ రోజు అనగా తేది: 8 న భువనగిరి ఎక్సైజ్ టీం మరియూ డిటిఎఫ్ టీం కలిసి భువనగిరి మండలం లోని వివిధ తండాలలో విస్తృత తనిఖీలు, సోదాలు నిర్వహించడం జరిగినది. భువనగిరి మండలంలోని ఆకుతోటబాయి తండ, కడకండ్ల తండ మరియూ పచ్చర్లబోడు తండ గ్రామాలలో విస్తృత సోదాలు నిర్వహించి అక్రమంగా నాటు సారాయిని తయారు చేయడం బి తెలిపి అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుంటామని తెలిపి మరియు అలాగే నాటు సారాయి తాగడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సోదాలలో ప్రోహిబిషన్ఎ, క్సైజ్ ఇన్స్పెక్టర్ పి. నరేందర్ మరియు డిటిఫ్ ఇన్స్పెక్టర్ రాధ కిషన్ తో పాటు ఎక్సైజ్ ఎస్సై లు గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా దసరా సందర్భంగా అక్రమంగా ఎలాంటి మద్యాన్ని గాని మత్తుపదార్థాలను గాని రవాణా చేయకుండా గూడూరు టోల్ ప్లాజా వద్ద రెండు టీమ్ లు కలిసి రూట్ వాచ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా నాటు సారాయి ని నిల్వవుంచిన, విక్రయించిన మరియు తయారుచేసిన కఠిన చర్యలు తీస్కుకోవడం జరుగుతుందని మరియు ఎలాంటి పిర్యాదులు ఉన్న ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కి తెలియజేయగలరు అని ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపినారు.

అనుమతి లేని మాతృశ్రీ డయాగ్నస్టిక్ సెంటర్ సీజ్ చేయడం జరిగింది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9 మహాబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళిధర్ నేతృత్వంలో తొర్రూర్ పట్టణం లోని ఎల్ వై ఆర్ గార్డెన్ లైన్ లో మాతృశ్రీ డయాగ్నస్టిక్ సెంటర్ అనుమతి లేకుండా నడుపుతున్నందుకుగాను సీజ్ చేయడం జరిగింది. తొర్రూరు మండలం వెలికట్ట గ్రామం నివాసి సందీప్ ఎలాంటి అర్హతలు, అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో డయాగ్నస్టిక్స్ సెంటర్ ను తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కు విరుద్ధంగా నడుపుతున్నందుకుగాను సెంటర్ ను సీజ్ చేయడం జరిగిందని, అతనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భముగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారు తప్పని సరిగా జిల్లా వైద్య శాఖ కార్యలయం నుండి అనుమతి తీసుకోవాలని, అలాగే నిర్వాహకులు వారు అందిస్తున్న సేవలకు తీసుకుంటున్నరుసుము వివరాలను, స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే విదముగా ప్రదర్శించాలన్నారు, హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా, బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని హెచ్చరించడం జరిగింది. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని ఒకవేళ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యదికారులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ మీరాజ్ జిల్లా డిప్యూటీ మాస్ మీడియాఅధికారి కొప్పు ప్రసాద్, స్థానిక గిరిదావర్ బషీర్, సబ్ ఇన్ స్పెక్టర్ వెంకటకృష్ణా రెడ్డి, ఏఎస్ఐ హరి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తులు పంపిణీ

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ు భువనగిరి పట్టణంలోని రోటరీ క్లబ్ భువనగిరి డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి అధినేత, కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్, ఔషపూర్ గారి దాతృత్వంలో. సిమెంట్ బెంచ్ తయారీ కార్మికులకు దుస్తుల పంపిణ శ్రీ కరిపే నర్సింగ్ రావు అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో ఈరోజు ఎస్వి హోటల్, భువనగిరి కాన్ఫరెన్స్ హాల్లో పంపిణీ మాజీ అధ్యక్షు లు డా. ఎంపల్ల బుచ్చి రెడ్డి మంచికంటి వెంకటేశం, పైళ్ల లింగా రెడ్డి,కొక్కలకొండ నిమ్మ య్య, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, చెన్న లక్ష్మణ్, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి, ఇటిక్యాల దేవేంద్రా చారి కోశాధికారి మరియు క్లబ్ డైరెక్టర్స్, కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షిరాం స్ఫూర్తి తో బహుజనులు రాజకీయాలు చేయాలి.

- బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9

మానుకోట పట్టణ పరిధిలో మాన్యవర్ కాన్షిరాం స్ఫూర్తి తో బహుజనులు రాజకీయాలు చేయాలి అని బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ పిలుపునిచ్చారు. బి ఎస్ పి జిల్లా యూనిట్ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు ఇస్స%శీ%పెల్లి ఉపేందర్. అధ్యక్షత కాన్షిరాం 18వ వర్ధంతి సభ నేడు అడ్వాకెట్స్ కాలని లో నిరవహించడంజరిగింది. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ పూలే డా అంబెద్కర్ ల జీవిత చరిత్ర ను అధ్యయనం చేసి ఉద్యోగం, కుటుంబ%శీ% వదిలి తండ్రి చనిపోయిన కూడా ఇంటికి వెళ్ళకుండా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు తన సైకిల్ యాత్ర ల ద్వారా ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురైనా, చివరకు కొంతమంది పిచ్చోడు అన్నా కూడా మినీ ఇండియా అయిన ఉత్తర ప్రదేశ్ కు ఒక సాధారణ మహిళ అయిన మాయావతి నీ నాలుగు సార్లు ముఖ్యమంత్రి చెయ్యడం నేటి సమాజానికి ఎంతో ప్రేరణ అని ఆయన అన్నారు. అందుకే ఎస్సీ ఎస్టీ బీసీ , మత మైనారిటీలు కాన్షిరాం స్ఫూర్తి తీసుకొని దేశం లో బహుజన రాజ్యం తేవాలని అప్పుడే కాన్షిరా%శీ% కి నిజమైన నివాలి అనీ అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా ఇన్చా%శీ%ర్జీ లు ఎల్. విజయకాంత్, దార ప్రసాద్ రావు ,ఉపాధ్యక్షులు తగరం నాగన్న జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐధం ఉపేందర్, కోశాధికారి తప్పేట్ల చాణక్య, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు బాషపంగు మహేందర్ తదితులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ.

అక్టోబర్ 9 చింతపల్లి(జనసముద్రంన్యూస్) చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన గునిగంటి నర్సింహా గౌడ్ అనారోగ్యంతో సోమవారం రోజు మృతి చెందాడు. గునిగంటి నరసింహ గౌడ్ మృతికి చింతిస్తూ ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం 5000 రూపాయలు నగదు గునిగంటి శ్రీను, మధులకు అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు ,మాల్ మార్కెట్ డైరక్టర్ గౌని జంగయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య ,గీతకార్మిక అధ్యక్షులు గౌని రవి, గౌడసంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య, మరియు గ్రామస్తులు యాచారం యాదయ్య అనంతుల మల్లేష్ ,అలవాల జంగయ్య ,చిక్కొండ జంగయ్య ,ఏకరి వెంకటయ్య ,అలవాల రాఘవులు, తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9 కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరిగాయి, జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని విభాగాల నుండి బతుకమ్మ ప్రతిమలు తీసుకువచ్చి బతుకమ్మ ,బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పడుతూ కోలాటం వేసారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని వాటిని అందరూ తప్పకుండా ఆచరించాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కలెక్టర్ కోరారు, ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు, బహుమతులు ప్రధానం చేశారు, మొదటి బహుమతి డి ఆర్ డి ఓ, రెండవ బహుమతి వైద్య ఆరోగ్యశాఖ, మూడవ బహుమతి మెప్మా, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమ శాఖ, ఐదో బహుమతి తెలంగాణ సంస్కృతిక సారథి, సమాచార శాఖ, రెవెన్యూ శాఖల కు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలోఅన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు..

దగా పడ్డ దళిత బంధు పథకాన్ని వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోండి

దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభు

హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత రాని లబ్ధిదారులకు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతం ను హైదరాబాదులోని డి ఎస్ ఎస్ భవన్లోని తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దగాపడ్డ దళిత బంధు రెండో విడత పథకాన్ని వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగిందని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ప్రభు అన్నారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ...నాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని ఆ పథకం ద్వారా నియోజక వర్గంలో ఒక్కక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మంజూరు చేయగా అట్టి పథకంలో మొదటి విడుతలో ఐదు లక్షలవిడుదల చేయగా, వివిధ వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్న తరుణంలో షాపులకు అద్దె కట్టలేని పరిస్థితుల్లో అదనంగా అప్పులు చేస్తూన్నారని,రెండో విడత 5 లక్షల రూపాయలు విడుదల చేస్తే వారి జీవితాలు అభివృద్ధి చెందుతాయనే ఆశతో నెట్టుకుంటూ వస్తున్నారని తెలిపారు, మిగత రెండో విడత లబ్ధిదారులు సుమారు 5 వేల మందికి శాసనసభ ఎన్నికల కోడ్ నిలిపివేయడం జరిగిందని తెలిపారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు రెండో విడత దళిత బంధు కోసం లబ్ధి దారులు వివిధ ప్రజా సంఘాలు దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రెండో విడత కోసం న్యాయ పోరాటం చేస్తున్నటువంటి నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తూ అణిచివేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన దళిత బంధు రెండో విడత పథకాన్ని

వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా 24గంటలు పని చేస్తా

– పట్టభద్రుల %అఅ%సమస్యల పరిష్కారానికి కృషి

– యువతకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తా...

– భారతరాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

పత్రిక ప్రకటన : తేదీ : 09.10.2024

హుజరాబాద్ జన సముద్రం న్యూస్: కరీంనగర్ జిల్లా : అక్టోబర్09,(కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం / మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చౌరస్తా) రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భారత రాష్ట్ర సమితి (బీ. ఆర్.ఎస్) పార్టీ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రముఖ విద్యావేత్తలు పిడిశెట్టి రాజు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చౌరస్తా లో వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రానున్న కరీంనగర్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు. అనంతరం అయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు ఒక వృత్తి నైపుణ్యం కేంద్రంతో పాటు పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న వారికీ ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషి చేస్తానని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 24గంటలు పని చేస్తానని, ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన

పోరాడతానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూర్భా గాంధీ బాలిక విద్యాలయాల(కే. జీ. వీ. బీ) లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కెల్ (ఏం టి ఎస్) అమలు చేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని.... వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికీ తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ (పీ ఆర్ సి) అమలు, డీ. ఏ పెంపు, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యలపై ప్రభుత్వం ద్రుష్టి కీ తీసుకెళ్తానని అన్నారు.

పట్టభద్రులు సరైన నాయకున్ని ఎన్నుకొని పెద్దల సభకు పంపించండి

ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

అందరికీ ముందుగా సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి పండుగల శుభాకాంక్షలు .

జన సముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 9 ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు పెద్దపల్లి, కాటారం, మంథని, కొయ్యూరు, సుల్తానాబాద్ జూలపల్లి తదితర గ్రామాలలోనూ, పట్టణాలలోనూ విస్తృతంగా పర్యటించారు.ప్రతీ చోట కూడా పట్టభద్రులు ఆయనకి బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో పలుచోట్ల యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్క పట్టభద్రులు కూడా ఓటరు నమోదు చేసుకోవడం తమ కనీస బాధ్యత అని తెలిపారు.. అంతేకాకుండా ఈ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నవంబర్ 6వ తేదీ లోపు వారు చేసుకోవడమే కాకుండా వారు మిత్రులు, కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, శ్రేయోభిలాషులు అందరి చేత కూడా చేపించాలని చెప్పారు. ఎందుకంటే ఈ ఓటర్ నమోదు చేసుకున్న వారు మాత్రమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హతను పొందుతారు. కేవలం విద్యావంతులు అతి ముఖ్యంగా పట్టభద్రులు ఓటు వేసి గెలిపించి, పెద్దలకు సభకు పంపించేటటువంటి పదవి ఎమ్మెల్సీకాబట్టి పట్టభద్రులైనటువంటి వివేకవంతులు సరైనటువంటి

నాయకుడిని ఎన్నుకొని పెద్దల సభకు పంపించినట్టయితే నిరుద్యోగ సమస్య, నిరుద్యోగ భృతి, అదేవిధంగా మెరుగైన ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక విద్యలో, అత్యున్నతమైన సదుపాయాలు, సౌకర్యాలు ఇలా ఒకటేమిటి అన్ని రంగాలలో కూడా అభివృద్ధి అనేది సాగుతుంది. ఎప్పుడైతే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు అతిముఖ్యంగా విద్యారంగానికి సంబంధించినటువంటి వ్యక్తి గనక గెలిచి పెద్దల సభకు వెళ్ళినట్లయితే పట్టభద్రుల యొక్క సమస్యలను, నిరుద్యోగుల యొక్క బాధలను పూర్తిగా గుర్తు ఎరిగి ఉంటారు కాబట్టి వారు ఖచ్చితంగా వారికి తోడుగా అండగా నిలబడతారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరిని కూడా ఓటర్ నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు తనకే వేసి పెద్దల సభకు పంపించినట్లయితే వారికి ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీర్చడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. పేరుపేరునా ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ అందరికీ దసరా మరియు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ చోట కూడా మేము సైతం శేఖర్ రావు తో అంటూ పట్టభద్రులు అందరూ కూడా తమ పూర్తి మద్దతును తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ తో పట్టభద్రులు పాల్గొన్నారు

10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి

- డీఎస్సీ నియామకాల్లో బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం.

- బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ

జనసముద్రం న్యూస్, మునగాల ప్రతినిధి, అక్టోబర్ 9

డీఎస్సీ నియామకాల్లో 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని తద్వారా బిసి బిడ్డలు ఎంతో మంది ఉద్యోగ నియామకాలకు దూరం కావాల్సిన పరిస్థితి దాపురించిందని కావున తక్షణమే ఉద్యోగ నియామకాల్లో 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు, బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనాభాలో 62, శాతం ఉన్న బీసీలకు 29% రిజర్వేషన్లు 6,2 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసమని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే విద్యా ఉద్యోగాలలో వెనుకబడిన బీసీలకు రిజర్వేషన్లతో తీవ్ర అన్యాయం జరుగుతుందని, అర్హత ఉన్న ఎక్కువ మార్కులు సంపాదించిన తాజా డీఎస్సీ నియామకాలలో బీసీలకు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభించకపోవడం బాధాకరమని వారన్నారు, రానున్న కాలంలో బీసీలంతా ఐక్యమై ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు, ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రణయ్, నవీన్, నరేష్ గౌడ్ ,సురేష్ యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 09:

పూలనే దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ పండుగ, అలాంటి బతుకమ్మ పండుగను గత ఏడురోజులుగా ఎంతో ఉత్సహాంగా జరుపుకుంటున్నామని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్సీ సంక్షేమ, షెడ్యూలు తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బతుకమ్మలను తయారు చేసి కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడారు.

మండల స్థాయి క్రికెట్ పోటీలు

చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో నేటి నుండి మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామానికి చెందిన ఉప్పరి గణేష్ స్మారక క్రికెట్ టోర్నమెంటును నిర్వహించనున్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వెయ్యి రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు 8985302059, 9490900981, 9492915313, 8309718866 ఈ నెంబర్లలో సంప్రదించి పూర్తి సమాచారాన్ని పొందవచ్చు అన్నారు.

మానసికఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి- సి హెచ్ ఓ - వి వెంకటేశ్వర్లు

- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 09,

బుధవారం ఉదయం మధిర మండల పరిధిలో పిహెచ్ సీ దెందుకూరు వైద్యులు డా. పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాల మేరకు గురువారం జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్యదినం పురస్కరించు కొని మధిర పల్లె దవఖాన ఎస్సి కాలనీ పరిధి లో 5వ అంగన్వాడీ కేంద్రం నందు ప్రజలుకు ప్రత్యేక అవగాహన శిభిరం ఏర్పాటు చేసి మానసిక ఆరోగ్యం గురించి సంపూర్ణ%శీ% గా వివరించారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసెర్ వడ్లముడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యెక్క మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపించాలి అనిబీ వత్తిడి, స్ట్రస్ తగ్గించు కోవాలి అనిబీ కోపం, ఆవేశ పూరితమైన విషయాలపై ఓర్పు కలిగి ఉండాలి అని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలీ మానస్ 14416 కార్యక్రమం ద్వారా ప్రత్యేక మానసిక వైద్య నిపుణులు ఏ ప్రజలైనా టోల్ ఫ్రీ నెంబర్ 14416 కాల్ చేస్తే ప్రత్యేక సలహాలు వైద్య సూచనలు ఇస్తారు అని బీప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంను ఉచితంగా ఉపయోగించు కోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా వైద్యురాలు జాహ్నవి, ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి ఎఎన్ఎమ్ వంగూరి విజయకుమారి, అంగన్వాడీ టీచర్స్ రాణి, వెంకటకుమారి ఆశా కార్యకర్తలు సమీప, ప్రశాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జన్నారం ఆట విశాఖ ఆధ్వర్యంలో భారీ అక్రమ కలప పట్టివేత

జన సముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 9 ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని అల్లీనగర్ గ్రామానికి చెందిన ఆత్రం నగేష్ ఇంట్లో రూ.54వేల అక్రమ టేకు కలపను బుధవారం తమ సిబ్బంది పట్టుకున్నట్లు తాళ్లపేట రేంజ్ ఆఫీసర్, జన్నారం ఇంచార్జి వి.సుష్మారావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు తమ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, సెక్షన్, బీట్ ఆఫీసర్లు శివకుమార్, సి.హెచ్ కిరణ్మయి, మధుకర్, జె.లాల్బాయి, భోజనాయక్, రంగు పరమేశ్వర్, తన్వీర్ పాష, బేస్ క్యాంప్ సిబ్బంది అక్కడికి వెళ్లి ఆ కలపను పట్టుకొని సీజ్ చేశామన్నారు. ఆ నగేష్ పై ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కోర్టు కేసు నమోదు చేసినట్లు ఆమె చెప్పారు. పట్టుకున్న ఆ కలపను స్థానిక కలప డిపోకు తరలించినట్లు ఆమె తెలిపారు.

ఎంపీడీవో కి సర్పంచ్ల ఛాంబర్ అభినందనలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్,అక్టోబర్ 09బీ

ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను సత్కరిస్తున్న సర్పంచ్ల చాంబర్ సభ్యులు, ఎంపీడీవో గా విధులు స్వీకరించిన కే కిరణ్ కుమార్ ను సర్పంచ్ల ఛాంబర్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుంది. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేస్తానని సమస్యలను పరిష్కరించడానికి పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో సభ్యులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజవరం సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, బయ్యనగూడెం సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, అచ్చుతాపురం సర్పంచ్ మద్దిపాటి నాగమణి, కన్నాపురం సర్పంచ్ ఉప్పల పద్మావతి, దిప్పకాయపాడు సర్పంచ్ సున్నం శాంతి కుమారి, బోడిగూడెం సర్పంచ్ కడకట్ల గడ్డయ్య, పరింపూడి సర్పంచ్ ముప్పిడి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు మా సోదరీమణులు. వారి పండుగలను జరుపుకోవడానికి మా తోడ్పాటు ఉంటుంది: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

– రాచకొండ కమిషనరేట్ అంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

– మహిళా పోలీసులకు దసరా కానుకగా అంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ప్రత్యేక విశ్రాంతి గదుల ఏర్పాటు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 09: అంబర్పేట్ లోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో రాచకొండ మహిళా పోలీసుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను ప్రతి మహిళ ఎంతో ఘనంగా, ఇష్టంగా నిర్వహిస్తారని తెలుగు రాష్ట్రాల్లో దసరా మరియు బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని పేర్కొన్నారు. మహిళా పోలీసులు తమ సంప్రదాయాలను పండుగలను ప్రతి ఏటా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేలా తమవంతు సహకారం అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడం మాత్రమే కాక వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. వారి కోసం చక్కటి వసతులతో ప్రత్యేకంగా విశ్రాంతి గదులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అందుకోసం దసరా కానుకగా రాచకొండ సంక్షేమనిధి నుండి పదిహేడు లక్షల పదిహేడు వేల ఐదువందల రూపాయలను మంజూరు చేశారు. అంతేకాక భువనగిరి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ సిబ్బందికి క్యాంటీన్ ఏర్పాటు కోసం 75 వేల రూపాయలను మంజూరు చేశారు. నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణ పనిలో అవిశ్రాంతంగా కృషి చేసే మహిళా పోలీసులకు తాము ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అంబర్పేటలో ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో ప్రతి సంవత్సరం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, పండుగ నిర్వహణకు ఎటువంటి అవాంతరాలు కలగకుండా అవసరమైన అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించడానికి మరియు నేర నియంత్రణలో అమ్మవారు రాచకొండ పోలీసులకు శక్తి ఇవ్వాలని కోరుకొంటున్నానని కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ వేడుకలలో డిసిపి పద్మజ ఐపిఎస్, డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డిసిపి సునీత రెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిర, డిసిపి మురళీధర్, డిసిపి రమణా రెడ్డి, అడిషనల్ డిసిపిలు శ్యామ్ సుందర్, వెంకట్ రెడ్డి పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి ఇతర అధికారులు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా అందజేసిన మైనేని.సాయిబాబు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , అక్టోబర్ 09బీ ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఎవరైనా చనిపోతే బాక్స్ లో పెట్టి ఉంచడానికి బాక్సు లేక వేరే ప్రాంతాలలోకి వెళ్లి తీసుకు రావడానికి డబ్బులు లేక మరియు డబ్బులు ఉన్న ఒక్కొక్క సమయాల్లో బాక్సులు అందుబాటులో రాకపోవడం వలన చాలామంది ఇబ్బంది పడుతున్నారు, ఈ విషయాన్ని గుర్తించిన ఈడ్పుగంటి. మనోహర్ చౌదరి తన వంతు సాయంగా వాళ్లకు తెలిసిన ఇంటర్నేషనల్ కమ్మ సంఘం ఫౌండేషన్ చైర్మన్ హైద రాబాద్ వారితో మాట్లాడి బాక్స్ ను తెప్పించడం జరిగింది బాక్సును కన్నాపురం గ్రామానికి బహుమతిగా ఇవ్వడానికి విజయవాడ పవన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మైనేని.సాయిబాబు గారు ఉచిత బహుమతిగా చేశారు, ఈ విషయంలో కన్నాపురం గ్రామంలో ఉన్న ప్రజలు ధన్యవాదాలు చెప్పారు, ఈ కార్యక్రమం లో పుల్లగుల్ల.మధు చౌదరి ఇంటర్నేషనల్ కమ్మ సంఘం మరియు పెళ్లి పిలుపుల సేవా సంఘం ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధి పనుల నిమిత్తం ఇతర ఇతర దేశాల్లో ఇతర ప్రాంతాల్లోఉద్యోగము మరియు పనులు చేసుకుంటున్నారు, వారు వాళ్ళ స్వగ్రామమైన కన్నాపురం ఏరియా చుట్టుపక్కల గ్రామాల్లో తన సొంతవాళ్లు చనిపోయినప్పుడు చూడ్డానికి దూర ప్రాంతాల్లో నుండి రావడానికి రెండు లేదా మూడు రోజులు పడుతుంది, కానీ చనిపోయిన వారిని ఉంచడానికి కూడా బాక్స్ లేని ఈ ప్రాంతంలో ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి గారి ద్వారా ఈ ప్రాంతంలో బాక్స్ ను బహుమతిగా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమమును (కర్మెలు ఆత్మీయ సహవాసపు వ్యవస్థాపకులు) కొప్పుల. దానియేలు గారి చేతులమీదుగా ప్రారంభించాము, ఈరోజు నుంచి ఎవరికైనా బాక్స్ అవసరమైతే ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి చెప్పవలసింది గా కోరుతున్నాను,8096152802ఈ కార్యక్రమంలో కన్నాపురం గ్రామ సర్పంచ్ ఉప్పల. పద్మావతి, ఉప సర్పంచ్ మొహమ్మద్ ముంతాజ్ బేగం, ఎంపీటీసీలు షేక్.బాజీ , కాగితల.గణపతి , తెలుగుదేశం టౌన్ అధ్యక్షులు బొమ్మ.వెంకట రామ గంట్లయ్య, జనసేన ప్రెసిడెంట్ భోగిశెట్టి.రాఘవ , పంచాయతీ సెక్రటరీ రవికుమార్ , గ్రామ పెద్దలు, నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరిపై సకల విద్యలకు మూలమైన శ్రీ సరస్వతి అమ్మవారి దీవెనలు ఉండాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనీగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.09.గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో..... శ్రీ సరస్వతీ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే....చిన్నారులకు పుస్తకాలు,పలకలు అందించి.... స్వయంగ అక్షరాభ్యాసాలు చేయించిన ఎమ్మెల్యే రాము ప్రజలందరిపై సకల విద్యలకు మూలమైన శ్రీ సరస్వతి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని..... అమ్మవారి దీవెనలతో చిన్నారులు,యువత చక్కటి విద్యార్థులతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సరస్వతి ప్రజల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పాల్గొన్నారు.ముందుగా మేల తాళాలు పూర్ణకుంభంతో.... వేద పండితులు దేవాదాయ శాఖ అధికారులు పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు స్వాగతం పలికారు. అనంతరం పట్టు వస్త్రాలు, చిన్నారులకు అందించే పుస్తకాలు, పెన్నులు, పలకలను శిరస్సుపై ఉంచుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన ఎమ్మెల్యే రాము..... పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ సరస్వతి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము..... పలువురు చిన్నారులకు తన చేతులతో స్వయంగా అక్షరాభ్యాసాలు చేయించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం పర్వదినం రోజు.....నవరాత్రి మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, దేవస్థాన ఈవో కెవి.కోపాలరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు,పండ్రాజు సాంబయ్య, వడ్డాది నాగరాజు,తెలు శ్రీను, మిక్కిలినేని రమేష్, గడ్డం ప్రకాష్ దాస్,ఏలూరి వీరయ్య.... పెద్ద సంఖ్యలో భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

7వ రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా 7వ రోజు శ్రీ సరస్వతీ దేవి అమ్మవారు అలంకారంలో దుర్గాదేవి దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ ఆలయ గోపుర శిఖర కలశ స్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, విజయపురి సౌత్.

మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్ లో గల శ్రీ సీతారామ ఆలయ గోపుర శిఖర కలశ స్థాపన పూజా కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు పాల్గొన్నారు. బుధవారం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బ్రహ్మానంద రెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి మరియు మాచర్ల మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యర్రబాలెం లో 7వ రోజు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
లోని యర్రబాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని కనకదుర్గమ్మ దేవాలయం లో ఉన్న దుర్గాదేవి అమ్మవారు 7వ రోజైన బుధవారం సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అర్చకులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పిల్లలు అమ్మవారి సన్నిధిలో సరస్వతీ దేవి సన్నిధిలో అక్షరాభ్యాసం, అభిషేక కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారి ని చూడటానికి అధిక సంఖ్యలో మహిళలు రావటం జరిగింది. మాచర్ల కు చెందిన వాసు స్వామి దుర్గాదేవి అమ్మవారి ని ఎంతో శ్రద్ధ తో సరస్వతీ దేవి రూపంలో అలంకరించారు.

దేవీ నవరాత్రుల్లో భాగంగా 400మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

జనసముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 9.
దేవీ నవరాత్రుల్లో భాగంగా న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి పద్మావతి, చక్రధర్ రెడ్డి దంపతులు సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించి 400 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. 13వ వార్డు లోని కనకదుర్గా దేవాలయం, పత్తి ఫ్యాక్టరీ లోని సాయిబాబా ఆలయాల్లో సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయటం జరిగింది.

రాజంపేట పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పిల్లిండ్ల మహేష్

రామపురం రాయచోటి నియోజకవర్గం,
జనసముద్రంన్యూస్ అక్టోబర్, 9
రామపురం మండల కేంద్రంలో సరస్వతి పల్లి హరిజనవాడ చెందిన పిల్లిండ్ల మహేష్ తెలుగుదేశం పార్టీ కోసం కృషిచేసి ఎన్నికల సమయంలో కష్టపడిన దానికి పెద్దలు నారా చంద్రబాబు నాయుడు,అలాగే అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు , రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి , మేనల్లుడు మౌర్య రెడ్డి, రాహుల్ రెడ్డి, రామాపురం మండల నాయకులకు ఎస్సీ సెల్ లో ప్రధాన కార్యదర్శిగా నాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞత తెలియజేసుకుంటున్నాను.
ఈ కార్యక్రమంలో సరస్వతి పల్లి హరిజనవాడ కార్యకర్తలు, అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లి, గారపెంటలో పోలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి నిర్మలాదేవి.

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9 పుల్లలచెరువు.
మండలంలోని చౌటపల్లి, గారపెంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి నిర్మలాదేవి మాట్లాడుతూ మిరప పంటల్లో తామర పురుగులను గుర్తించడం జరిగిందని, దీని నివారణకు 5% వేప గింజల కషాయాన్ని పిచికారి చేసుకోవాలని, వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు మిరప పంటలో 1 ఎకరాకు8 బునుగు రంగు అట్టలు పెట్టుకోవడం ద్వారా వాటి ఉధృత్తి ని గమనించి పురుగు మందులు పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు కంది పంటలో యాజమాన్య పద్ధతుల ను రైతులకు సూచించారు ఉద్యాన శాఖ సహాయకులు కే కొండ నాయక్ మాట్లాడుతూ పూలు, పండ్ల తోటల పెంచే రైతులకు40% రాయితీ లభిస్తుందని తెలిపారు గ్రామ పశు సం వర్ధక సహాయకులు మాట్లాడుతూ పశువులకు గోకులం షెడ్ నిర్మాణానికి రాయితీ కల్పిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి నిర్మలాదేవి, ఉద్యాన శాఖ సహాయకులు కే కొండా నాయక్, పశు సంవర్ధక సహాయకులు ఎన్ శివా నాయక్, రైతులు పాల్గొన్నారు.

వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న పారిశుధ్య సిబ్బందిని ఆదుకోవాలి అనీ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కు వినతి

09-10-2024: జనసముద్రం న్యూస్,
విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ
ఇటీవల వరదలలో ఇబ్బంది పడుతున్న పారిశుధ్య సిబ్బంది 3 ఆడవారు తమ కష్టాన్ని బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ అడ్డూరి శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. సహాయం కోసం కోరారు. తక్షణమే స్పందించిన శ్రీరాం, జిల్లా యువ నాయకులు కాకాని తరుణ్ కి తెలియచేయగా ఆయన తక్షణమే వారికి తగు ఆర్థిక సాయం అందచేసారు . అనంతరం హర్యానా లో బీజేపీ గెలుపుని పురస్కరించికుని అందరికీ లడ్డూ మిఠాయి పంచిపెట్టారు.అంతక మునుపు CMRF సహాయ నిధి కి సైతం లక్షా నూట పదహారు రూపాయల విలువైన తరుణోపాయ సాయం అందచేసి దాతృత్వ గుణాన్ని చాటుకున్నారు కాకాని. అప్పట్లో స్వాంతంత్ర్య సమరయోధులు కాకాని వెంకటరత్నం సైతం ఎందరో జిల్లా, రాష్ట్ర వాసులకి ఆయన పరిధిలో వ్యవసాయ మరియు పాడి పరిశ్రమ మంత్రిగా -గన్నవరం , విజయవాడ నుండి 3 సార్లు ఎమ్మెల్యే గా గెలిచి జై ఆంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించి వెంకయ్యనాయుడు లాంటి ఎందరో ఉద్దండులను తయారు చేసిన ఘనత కాకాని ది. ఆయన రాజకీయ వారసత్వాన్ని నేటి తరాలకు తెలియచేస్తూ ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల హక్కుల రక్షణ కౌన్సిల్ మెంబెర్ గా, వినియోగదారుల అవగాహన ఫౌండేషన్ స్థాపన ద్వారా వినియోగదారుల హక్కుల సంరక్షణ , ఖేలో ఇండియా సభ్యుడిగా క్రీడా అభివృద్ధి , తాను స్థాపించిన అమరావతి బోటింగ్ క్లబ్ ద్వారా అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి, కాస్- కాకాని ఆశయ సాధన సమితి ద్వారా ఠాగూర్ గ్రంథాలయానికి కాకాని తరుణ్ కృషి అభినందనీయం అని పలువురు కొనియాడారు. ప్రజాక్షేత్రం లో ఆయన సేవ లో నే కాక నాయకత్వం కూడా వహించి నేటి యువతకి మార్గ నిర్దేశకం చెయ్యాల్సిన అవసరంమరియు బాధ్యత నేటి సమాజం పై ఉంది.

పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9,
పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, ఎత్తిపోతల.
పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పర్యాటక రంగ సిబ్బందికి మాచర్ల శాసనసభ్యులు సూచించారు. బుధవారం రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పర్యటించారు. ఎత్తిపోతల జలపాతంను పరిశీలించి సందర్శకులకు పర్యాటక రంగ అధికారులు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి సముదాయాలను ఎమ్మెల్యే జూలకంటి పరిశీలించారు. క్యాంటీన్ లో సౌకర్యాల గురించి, ఆహార పదార్థాల నిల్వలు, నాణ్యతలను ఎమ్మెల్యే పరిశీలించారు.

వండాడి హరిజనవాడ కు చెందిన వీఆర్వో శివయ్య బౌతిక కాయానికి నివాళులు అర్పించిన టీడిపి యువనాయకులు శ్రీ డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

చిన్నమండెం జనసముద్రంన్యూస్, అక్టోబర్, 9
చిన్నమండెం మండలం వండాడి గ్రామంహరిజనవాడ కు చెందిన వీఆర్వో శివయ్య బౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి యువనాయకులు శ్రీ డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు భౌతికకాయానికి నివాలులు అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపము తెలియజేసిన... రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరులు శ్రీ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

బుధవారం రోజు జరిగిన 'గుడ్ మార్నింగ్' మాచర్ల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల , అక్టోబర్ 9.
మాచర్ల పట్టణంలో బుధవారం రోజు గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ , వాటర్ , డ్రైనేజ్ పనులు, పంపు హౌస్ లను అకస్మాత్తుగా తనిఖీ చేసి పారిశుద్ధ్య కార్మికులకి మరియు సచివాలయం సిబ్బందికి మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ బి.వేణుబాబు తగు సూచనలు చేశారు. అలాగే క్లీన్ మాచర్ల, గ్రీన్ మాచర్ల గా ఉండాలని అందుకు అందరూ కృషి చేసి మాచర్ల పట్టణానికి మంచి పేరు తీసుకోని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మరియు కమీషనర్ డి.వేణు బాబు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నకిలీ పోలీసు అరెస్టు

జనసముద్రంన్యూస్,
అక్టోబర్ 9, గుంటూరు.
పట్టణంలోనిబుచ్చయ్యతోటప్రాంతంలో బీఫార్మసి విద్యార్థినిపై అత్యాచారం చేసిన నకిలీ పోలీసును కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 4వ తేదీ తెల్లవారుజామున ఓ ప్రేమజంట బస్టాండ్ నుంచి వెళ్తుండగా గుంటూరుకు చెందిన పోతినేని గోపి అనే యువకుడు తాను పోలీసునని అడ్డగించి, ఇంటి వద్ద దింపుతానంటూ బైక్ పై అమ్మాయిని ఎక్కించుకుని మార్గమధ్యలో అత్యాచారం చేశాడు. నిందితుడిపై ఇదివరకే 23 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

జీలుగుమిల్లి ఎంపీడీఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపాధి హామీ సిబ్బంది

జనసముద్రం న్యూస్
పోలవరం ప్రతినిధి, అక్టోబర్ 9,
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అది కారిగా కే వెంకటలక్ష్మి విధులలో జాయిన్ అయ్యి ఉన్నారు ఉపాధి హామీ సిబ్బంది మర్యాద పూర్వకంగా వెల్కమ్ చెబుతు ఫ్లవర్ బొకే ఇచ్చి సాలవా తో సాధనంగా ఆహ్వానించారు ఎంపీడీఓ మాట్లాడుతూ మండలానికి మంచి పేరు తేవాలి ఉపాధి హామీ పనులు ప్రతి పంచాయతీ లో జరగాలి గవర్నమెంట్ ఇచ్చే ఆదేశాలమేరకు అందరూ పని చెయ్యాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఏపీఓ జాన్ వేస్లీ,టీఏస్ బీవీవి సత్య నారాయణ, బి దుర్గ రావు బిఏప్ టి జె వెంకన్నబాబు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు

కన్యకాపరమేశ్వరి దేవీ గుడిలో సరస్వతి దేవి గా భక్తులకు దర్శనం

జనసముద్రం న్యూస్
అక్టోబర్ 09 (పామిడి రూరల్)
కల్లూరు, అగ్రహారం దగ్గర ఉన్నటువంటి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి నవరాత్రి ఉత్సవాల్లు భాగంగా బుధవారం రోజు మూలా నక్షత్రము అమ్మవారు, పురస్కరించుకొని ఏడవ రోజు సరస్వతి మాతగా భక్తులకు అవతారమెత్తిన, కల్లూరు గ్రామం నందు ఉన్న కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజు ఒక అలంకరణ చేస్తూ ఉండటం. ఆనావాయితీగా భక్తులకు దర్శనమిస్తుంటుంది, అనంతరం భక్తాదులు మాట్లాడుతూఅమ్మవారినిదర్శించుకున్నభక్తులువారికోరికలునెరవేరుతాయి, అని భక్తులు నమ్ముతారు

కరెంటు తీగలు తగిలే విధంగా వేలాడుతున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం, జనసముద్రంన్యూస్ దినపత్రిక అక్టోబర్, 9
లక్కిరెడ్డిపల్లి దిన్నెపాడు గ్రామంలో రాచపల్లిలో కరెంటు తీగలు కింద వేలాడుతున్న, పట్టించుకోకుండా నాకు సంబంధం లేదు, అని తప్పించుకొని తిరుగుతున్న సచివాలయం సిబ్బంది నరసింహులు, గ్రామంలో ఉన్న ప్రజలు గత మూడు నెలల నుంచి చెబుతున్న కరెంటు తీగలను అతుకులు జాయింట్లు, ఎక్కువ ఉన్నాయి చెప్తూ ఉంటే, పట్టీ పట్టనట్టు తిరుగుతున్న విద్యుత్ అధికారులు, లైన్ మాన్ లు తక్షణమే స్పందించి కరెంటు తీగలను జాయింట్లు తీసేసి అతుకులు ఎక్కువ లేకుండా చూడాలని లారీలకు, వచ్చి పోవే పోయే పెద్ద వాహనాలకు ఇబ్బంది లేకుండా సరి చేయాలని గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు సంజీవరాజు ఆధ్వర్యంలో సమస్య వెంటనే స్పందించి అధికారులు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.
ఈ కార్యక్రమంలో జయ రామరాజు, పేరయ్య, రఘురాం రాజు, విష్ణువర్ధన్ రాజు, సుధాకర్ రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

కువైట్ లో వీరాంజనేయులు మృతికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు

మృత దేహం స్వగ్రామం రప్పించడానికి సంబంధిత అధికారులకు, మంత్రికి లేఖ రాసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
విజయవాడ,జనసముద్రందినపత్రికఅక్టోబర్,9
జీవనోపాధి నిమిత్తం ఏళ్ల కిందట కువైట్ వెళ్లిన వ్యక్తి హత్యకు గురైనట్లు సమాచారం మృతుడి బంధువులు ద్వారా రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి తెలియగా ఆయన తక్షణమే స్పందించి మృతదేహాన్ని , మృతుడి భార్య చెన్న కేశవమ్మ ను స్వదేశానికి రప్పించాలని సంబంధిత మంత్రికి , అధికారులకు లేఖ రాశారు.
వివరాలు : గడ్డమీద పల్లి ఎరుకల కాలనీకి చెందిన కప్పం వీరాంజనేయులు కొన్ని ఏళ్ళ కిందట తన భార్య చెన్నకేశమ్మ ను కువైట్ కు తీసుకు వెళ్లారు. వారిద్దరూ అక్కడే ఓ ఇంట్లో పనిచేస్తుండేవారు. ఈ క్రమంలో పది రోజుల కిందట వారుంటున్న నివాసంలో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఆమెను శుక్రవారం మరో ఇంటికి పంపారు. మూడు రోజులకు వీరాంజనేయులు ఎడారిలో తీసుకువెళ్లి హత్య చేశారనే విషయం సోమవారం ఆమెకు తెలియడంతో అక్కడ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం మంగళవారం తమకు అందిందని వీరాంజనేయులు బంధువులు తెలిపారు.

దుధ్యాల గ్రామం కొత్తపురమ్మ టెంపుల్ త్రాగునీటి బోరును ప్రారంభించిన టీడిపి యువ నాయకులు డాక్టర్ శ్రీ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి

సంబేపల్లి జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 9
భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు సంబేపల్లి మండలం దుధ్యాల గ్రామం కొత్తపురమ్మ గుడి దగ్గర బుధవారం త్రాగునీటి బోరును రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.కొత్తపుర్రమ్మ గుడి దగ్గర భక్తుల త్రాగునీటి సౌకర్యం కోసం త్రాగునీరు బోర్ కావాలి అని గ్రామస్థులు రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగ వెంటనే స్పందించి దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రిగారు స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును బుదవారం టీడీపి నాయకులు మరియు గ్రామస్తులతో కలిసి లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.గుడికి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయకమిటీలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

వీరబల్లి మండలం పంచాయతీల నిధుల దుర్వినియోగంపై వీరబల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల విచారణ.

వీరబల్లి రాజంపేట నియోజకవర్గం జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 9
వీరబల్లి మండలంలోని 12 గ్రామ పంచాయ తీలలోపంచాయితీనిధులుదుర్వినియోగం పై సెప్టెంబర్ 17న జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వీరబల్లి టిడిపి నాయకులు... నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని రాజంపేట సబ్ కలెక్టర్ ను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్...రాజంపేట సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు వీరబల్లి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చపట్టిన రాజంపేట డి.ఎల్.డి.ఓ నరసింహ మూర్తి.గ్రామాలో కాకుండా కేవలం ఎంపీడీవో కార్యాలయంలో ఎలా విచారణ చేపడతారంటూ విచారణ అధికారి పై ఆగ్రహించిన వీరబల్లి టిడిపి నాయకులు..గ్రామాలలో పనులు చేపట్టకుండా బ్లీచింగ్ చల్లడం, పారిశుద్ధ్య పనులు చేపట్టామని, క్లాప్ మిత్రల పేరిట నిధులు దుర్వినియోగం... పంచాయతీలకు సంబంధం లేని వీరబల్లి పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న నాగసురేంద్ర పేరిట సుమారు 40 లక్షలు నిధులు స్వాహా చేశారంటూ ఆరోపించిన టిడిపి నాయకులు..గ్రామ పంచాయతీలో నిధులను స్వాహా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన టీడీపీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమం నకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యాగంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9,
మాచర్ల, పల్నాడు జిల్లా.
మాచర్ల పట్టణంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ మాజీ అధ్యక్షులు తురకా రామారావుధ కుమార్తె వివాహానికి టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

ఉచిత కంటి పరీక్షలకు కూటమి ప్రభుత్వం మంగళం...

- పరీక్షలతో పాటు ఉచిత కళ్ళద్దాల పంపిణీకి బ్రేక్...
- ప్రభుత్వాసుపత్రులలో సీఎంఈఐ కేంద్రాల సేవల నిలిపివేత.

రాయచోటి జనసముద్రం దినపత్రిక అక్టోబర్ ,9

పేదల వైద్యంపై ప్రభుత్వం చిన్నచూపు..

ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాలి...

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

కూటమి ప్రభుత్వపాలనలో ప్రభుత్వాస్పత్రులలో కంటి పరీక్షలకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపే కంటి వైద్యాన్ని రద్దు చేసేందుకు ఈ ప్రభుత్వం వెనుకాడలేదని, సి హెచ్ సి, ఏరియా ఆసుపత్రుల లో నేత్ర పరీక్షల కేంద్రాలు (ముఖ్యమంత్రి ఈ ఐ సెంటర్) సేవలను నిలిపివేయడం దుర్మార్గమన్నారు. కంటి వైద్యం అందిస్తున్న ఈ ఐ కేంద్రాల గడువు ముగిసినా రెన్యువల్ చేయకుండా వాటిని నిర్వీర్యం చేసేందుకు ఒడిగట్టిందన్నారు. అత్యాధునిక యంత్రాలతో నేత్ర పరీక్షలు చేసి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించాల్సిన ఈ కేంద్రాలు గత నెల 14 వ తేదీన నుంచి మూతబడడంతో కంటి సమస్యలుతో బాధపడుచున్న పేదలు ప్రయివేట్ గా వైద్యం చేయించుకుంటుండడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈఐ కేంద్రాల సేవలు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియ ఆగిపోవడంపై సంబంధిత వైద్యాధికారులను అడుగుతుంటే నేత్ర పరీక్షలకు సబంధించి ప్రయవేట్ కంపెనీతో ఒప్పంద గడువు ముగిసిందని, ఆ సంస్థ మిషన్లతో పాటు కంప్యూటర్ ను కూడా తీసుకెళ్లారని చెపుతున్నారన్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రదానం పెద్దలు అన్నారన్నారు. చూపు కొద్దిగా మందగించినా జీవనంకష్టమయి,బతుకుభారంగామారుతుందన్నారు .పేదల వైద్యానికి పెద్దపీట వేసిన గత జగన్ ప్రభుత్వం కంటి వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సీఎంఈఐ కేంద్రాలకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాంకేతికను జోడించి అత్యాధునిక యంత్రాలతో పేదలకు మరింత ఉపయోగ పడేలా జీవం పోసి నడిపించారన్నారు. ఆయా ఆసుపత్రులకు వచ్చే రోగులే కాక,నియోజక వర్గంలోని ప్రతి పాఠశాలలోనూ కంటి శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు కంటి పరీక్షలు చేసేవారన్నారు. గత ఏడాది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి శిబిరాలతో వేల మందికి పరీక్షలు చేసి,కళ్ళద్దాలను పంపిణీ చేశారన్నారు.ప్రస్తుతం ఈ కేంద్రాలు మూతబడటంతో పేదలు ఆందోళన చెందుతున్నారని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సేవలు అందిస్తుండగానే ఆటోమేటిక్ గా రెన్యువల్ చేయాల్సి ఉండగా కూటమి ప్రభుత్వం అందుకు చొరవ చూపకపోవడం ఏంటని ప్రశించారు. పేద వర్గాల వారికి ఎంతో ప్రయోజన కరంగా ఉన్న ఈ ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

పేదల ఆరోగ్య ప్రదాయిని ఆరోగ్యశ్రీని కూటమి ప్రభుత్వం నిర్వీర్యంచేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే డా ఎన్ టి ఆర్ వైద్యసేవగా పేరు మార్చారే తప్ప పథకాన్ని బలోపేతం చేయలేదన్నారు. పథక నిర్వహణను ప్రయవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లకు ఇచ్చేందుకు చర్యలు మొదలు పెట్టారన్నారు.దీంతో లబ్దిదారులకు అనుకున్నంత స్థాయిలో మేలు జరగదన్నారు. పథకంలోని జబ్బులను కూడా తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పథకంలో పదిహేనేళ్ళుగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలు, ఇతర సిబ్బందికి వేతనాలు పెంచక, వారిని తగ్గించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు.

ఆరోగ్యశ్రీ క్రింద చికిత్స చేయించుకుని రోగి ఇంటివద్ద విశ్రాంతి పొందే సమయంలో జీవనభృతి కొరకు ఆరోగ్య ఆసరా క్రింద జగన్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సహాయం అందేదన్నారు. 1519 రకాల వ్యాధులలో చికిత్సలు, శస్త్ర చికిత్సలుకు చేయుంచుకున్న రోగులు అనంతరం కోలుకునే సమయంలో రోజుకు రూ.225 చొప్పున, గరిష్టంగా నెలకు రూ.5 వేలు మరియు వ్యాధి తీవ్రతను బట్టి అదనంగా వైద్య నిపుణులుల సూచనల మేరకు జీవనోపాధి భృతిని అందచేయడం జరిగేదన్నారు. కాన్పు అయిన మహిళలకూ ఆరోగ్య ఆసరా క్రింద రూ 5 వేలు అందేదన్నారు.ఆసుపత్రి నుంచి డిస్చార్జి అయిన 48 గంటల లోపు రోగి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగేదన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో ఆరోగ్య ఆసరాను నిలిపివేశారని శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.

గుండెపోటుతో తహశీల్దార్ కుక్కమూడి దాసు మృతి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9,
పల్నాడు జిల్లా, పుల్లలచెరువు మండలం.

పుల్లలచెరువు తోపాటు యర్రగొండపాలెం ఇంచార్జ్ తహసీల్దార్ గా పనిచేసిన కుక్కమూడి దాసు బుధవారం గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన అర్ధవీడు తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు.

మానవసేవయే- మాధవసేవ

- ఆరోగ్యం-ఆహారం-శుభ్రత
- ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్, అక్టోబర్ 09. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారిపల్లె 2.5, కిలోమీటర్ దూరం లో అప్పారావు సర్కిల్, కాశీ నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం 09-10-2024 బుధవారం రోజున అక్టోబర్ నెలలో మూడవరోజు ప్రత్యేక అన్నదానం జరిపించారు. దాదాపు మూడు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి నెల నెలలో మూడు రోజులు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో భాగంగా మూడు రోజులు ప్రత్యేక అన్నదానం జరిపిస్తున్నారు. జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నకు అనుబంధం ద్వారా ప్రతినెల మూడు రోజులు అన్నదానం జరిపిస్తున్నారు. అందులో భాగంగా 09-10-2024 బుధవారం అక్టోబర్ నెలలో మూడవరోజు అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆకలి తీర్చుకున్న ఎంతోమంది , వృద్ధులు , దివ్యాంగులు, బాల బాలికలు, మరియు బాటసారిలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ దినదినాభివృద్ధి చెందాలని ఆర్కే హెల్పింగ్ హాండ్స్ జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్టు కు శాశ్వతంగా అండగా నిలవాలని ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతయు తోడుగా ఉండాలని ప్రత్యేక ప్రార్థన ద్వారా ముక్కోటి దేవతల ద్వారా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేక ఆశీస్సులు వృద్ధులు, దివ్యాంగులు, బాలబాలికలు మరియు బాటసారులు ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

ఇలాగే సేవా భావముతో ఏ ప్రాంతం నుండి అయినా అన్నదానము జరిపించు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ అంతర్జాతీయ సేవా ట్రస్ట్ వారు ప్రత్యేకంగా కల్పిస్తున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9014184279,9703105755,9030068619,8919311024,9441922121,9492861159,8501005384.

జర్నలిస్టులు అక్రమాలను అడ్డుకోండి – అక్రమ ప్రజా బియ్యం పట్టివేతపై మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యలు!

(జనసముద్రం న్యూస్,నల్లజర్ల, అక్టోబర్ 9: తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి)

జర్నలిస్టులైన మీరు ఏం చేస్తున్నారయ్యా అంటూ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా బియ్యాన్ని అక్రమ రవాణాకు పాల్పడుతున్న మిల్లులపై దాడుల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన నల్లజర్ల లో కొనసాగుతున్న ప్రజా బియ్యం అక్రమ రవాణాను బుధవారం నాడు అడ్డుకునేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక దాడులు నిర్వహించారు.

వీరితో పాటుగోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్లసువర్ణ రాజు దాడి సమయంలో చేరుకున్నారు. అక్కడకు చేరుకున్న జర్నలిస్టులను ప్రశ్నించారు.రాష్ట్రంలో మాకు ఎన్నో పనులు ఉంటాయి మీలాంటి యువతే ముందుకొచ్చి అక్రమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోజరుగుతున్న ప్రతి అక్రమాన్ని జర్నలిస్టులు ప్రశ్నించడంతోపాటుఅడ్డుకునే బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వంలో ఎటువంటి ఆవకతావకలకు చోటు ఇవ్వకూడదు అంటూ ప్రజా బియ్యాన్ని ప్రజలకే దక్కేలా చూడాలంటూ మనోహర్ కోరారు.

స్థానికసంబంధితఅధికారులపైఆయనమండిపడ్డారు. పట్టుబడిన బియ్యం పై పూర్తి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మనోహర్ తెలిపారు.ఇలాంటిఅక్రమరవాణాలనుసహించబోమని స్పష్టం చేశారు.

ఓటమి అంటే ప్రజాహితముకోరేమిత్ర పార్టీలంటూ అభివర్ణించారు.భవిష్యత్తులో ఎవరైనా అక్రమ వ్యాపారాన్నిచేయాలంటేవెన్నులోభయం పుట్టాలంటూ ఆ రీతిగా ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా పనిచేయాలని అధికారులకు జర్నలిస్టులకు సూచించారు.అవినీతి అంతం జనసేన అంటూ అవినీతి లేని స్వరాజ్యాన్ని స్థాపించడమే కూటమి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలకనకదుర్గమ్మవారిని దర్శించుకున్న గోపాలపురం జనసేనపార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజ్

(జనసముద్రం న్యూస్,పోతవరం, అక్టోబర్9: తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,)

గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం, పోతవరం గ్రామంలో వెలసి యున్న శ్రీ బాల కనకదుర్గమ్మ అమ్మవారిని పోతవరం గ్రామ జనసేన పార్టీ వారి ఆహ్వానం మేరకు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టి ఇన్చార్జీ శ్రీ దొడ్డిగర్ల సువర్ణరాజు , జిల్లా ప్రోగ్రామింగ్ కమిటి సభ్యులు ఇజ్జరోతు సత్తిబాబు(కవులూరు) మండల జనసేన పార్టి అధ్యక్షులు శ్రీ చోడసాని బాపిరాజు , ఉపాధ్యక్షులు శ్రీ పెనుమాక కిషోర్, గుడిశే శివక్రిష్ణ , కార్యదర్శులు కఠారి సాయి తేజ, చెల్లు సత్యనారాయణ , సోషల్ మీడియా దుర్గ ప్రసాద్ నాయుడు , ముసుళ్ళ గుంట జనసేన పార్టి అధ్యక్షులు దగాని శ్రీనివాస్ , పోతవరం జనసేన పార్టి అధ్యక్షులు గాజుల గణేష్ , పోతవరం జనసేన నాయకులు పేదవేగి ప్రవీణ్ కుమార్, నున్న కిరణ్ , నల్లా గణేష్ , ఆకుల వాసు, మరియు జనసైనికులు, శ్రీ బాల కనకదుర్గ ఉత్సన కమిటి సభ్యులు పాల్గొని రాష్ట్ర ప్రజలు అందరు బాగుండాలని అమ్మవారు కు ప్రత్యేక ప్రజలు చేశారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోమాత మృతి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ అక్టోబర్ 9 ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు,

ఈ క్షేత్రంలో దేవస్థానం వారు గోశాల ఏర్పాటు చేసి ఉన్నారు.ఆ గోశాలలో సుమారు 3 వందల పై బడి గోవులు వున్నాయి.ఈ గోశాల కి భక్తులు మొక్కుబడి కొరకు గోమాత ఆవులులను స్వామివారికి దత్తత ఇస్తూ ఉంటారు ఈ గోవులకు కి రక్షణ లేకుండా పోయింది, దాతలు దగ్గర డబ్బులు కూడా తీసుకుంటున్నారని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి ఈ గోశాల లో గతంలో ఒక ఆవు మృతి చెందినది.వారం రోజుల క్రితం గోమాత బేబీ మృతి చెందింది. దీనిపై ఆలయం అధికారులు దృష్టి పెట్టి కృతంగా చర్యలు తీసుకోవాలా అనే భక్తులు కోరుతున్నారు.

అక్కడ గోశాలలో పని చేసే సిబ్బంది ,ఆ గోమాతని బేబీ పై దాడిచేసి మృతి చెందేటట్లు కొట్టినట్లు, గతం లో కూడా ఇలాగే గోమాతను కొడితే గోమాత కొమ్ము విరిగినట్లు, ఆ గో మత ఇప్పుడు చాలా బాధ పడుతున్నట్టు కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. అసలు స్వామివారికి ఇచ్చిన ఆ గోమాతలపై మృతి పట్ల పూర్తిగా ఎంక్వయిరీ చేసి,అసలు గోమాతలకు సరైన ఆహారం ఇస్తున్నారా లేద మృతి కి కారణం ఎవరు, సరైన వైద్యులు వున్నారా లేదా గోమాతలు ఎందుకు మృతి చెందుతున్నాయి, గతం గోశాలలో కొండ గొర్రెలు రెండు ఉండేవి ఇప్పుడు అవి లేవు, వాటి మృతికి కారణం ఏంటి, గోశాలలో సుమారు రెండు సంవత్సరాలు క్రితం సుమారు 30 బాతులు ఉండేవి అవి ఇప్పుడు సంఖ్య తగ్గినవి తప్ప పెరగడం లేదు, బాతులు పిల్లలని పెట్టడం లేదా గుడ్లు పక్కదారి పడుతున్నాయా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు,

వారం రోజుల కితం జరిగిన గోమాత మృతి పట్ల దేవాలయం అధికారులు వివరణ అడగగా ఆవు దూడ పాలు తాగుతుంటే తల్లి ఆవు తన్ని చనిపోయింది అని వివరణ ఇచ్చారు. కానీ అక్కడ జరిగిన విషయం మాత్రం బయట పెట్టలేదు.అలాగే అక్కడ పనిచేసే వెటర్నరీ డాక్టర్లకు ఆ గోమాతలకు సరైన వైద్యం చేస్తున్నాడా,అసలు డాక్టర్లకు సరైన సర్టిఫికెట్ ఉన్నాయా లేద, అసలు డాక్టర్ గా ఎన్నాళ్ళు మట్టి పని చేస్తున్నాడు , అని కూడా దేవస్థానం అధికారులు సరైన ఆధారాలు తీసి,అలాగే గోమాత దూడ మృతి పట్ల గోశాల డాక్టర్ ఏవిధమైనా ట్రీట్మెంట్ ఇచ్చారు, గో దూడ ఏవిధంగా చని పోయింది అని దేవస్థానం వారు సీసీ కెమెరాలు కూడా దర్యాప్తు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

శ్రీ భక్త మార్కండేయ దేవాలయం వద్ద వడ్త్యా రమేష్ నాయక్ సహకారంతో అన్నదానం

జనసముద్రం అక్టోబర్ 09:డిండి:

దసరాపండుగను పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానము వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారిని ఏడవ రోజు ఐన బుధవారం శ్రీ సరస్వతీ దేవి అలంకరణతో ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం కనకదుర్గ అమ్మవారి మండపం వద్ద దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వత్త్య రమేష్ నాయక్ సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బికుమాండ్ల పరమేష్ విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు,మేకల కాశన్న,ఏటి కృష్ణ,ముచ్చర్ల విజయ్,కటికర్ల లింగమయ్య,కేతావత్ గణేష్,కమిటీ సభ్యులు గుర్రం రాములు,పున్న లింగమయ్య,పున్న దినేష్,గుర్రం సురేష్,బిక్షపతి,అజయ్, పులిజాల శేఖర్,పున్న పృద్వి,విజయ్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram